# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 239 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | ఆదివారం 19 అక్టోబర్ 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 239 19-10-2025 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-




అమీన్ పీర్ దర్గా ఉర్సు మహోత్సవాలకు సీఎం చంద్రబాబుకు అహ్వానం

3 లో..

## గరీబ్ రథ్ ఎక్స్‌ప్రెస్‌లో..

# అగ్ని ప్రమాదం..

- త్రుటిలో పెను ప్రమాదం నుంచి బయటపడ్డ ప్రయాణికులు
- గరీబ్ రథ్ ఎక్స్‌ప్రెస్‌లో చెలరేగిన మంటలు
- బోగీ నుంచి పొగలు రావడంతో రైలు నిలిపివేత
- ఘటనలో మూడు కోచ్‌ల దగ్ధం
- ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని పోలీసుల వెల్లడి
- అగ్నిప్రమాద కారణాలపై కొనసాగుతున్న దర్యాప్తు



పంజాబ్‌లో ప్రయాణికులతో వెళుతున్న గరీబ్ రథ్ ఎక్స్‌ప్రెస్‌లో అగ్నిప్రమాదం సంభవించినా, సిబ్బంది అప్రమత్తతతో అందరూ సురక్షితంగా బయటపడ్డారు. ఈ ఘటన సిర్హింద్ రైల్వే స్టేషన్ సమీపంలో చోటుచేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళితే... అమృత్‌సర్ నుంచి సహర్సా వెళుతున్న గరీబ్ రథ్ ఎక్స్‌ప్రెస్ రైలు (Train No. 12204) అంబాలాకు అర కిలోమీటరు దూరంలో ఉండగా, ఒక బోగీ నుంచి దట్టమైన పొగలు రావడాన్ని సిబ్బంది, ప్రయాణికులు గమనించారు. దీంతో వెంటనే అప్రమత్తమైన లోకో పైలట్ రైలును నిలిపివేశారు. ప్రయాణికులు భయాందోళనతో కిందికి దిగి పరుగులు తీశారు. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. ప్రయాణికులను సకాలంలో రైలు నుంచి దించివేయడంతో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని సిర్హింద్ జీఆర్‌పీ ఎస్‌హెచ్‌ఓ రతన్ లాల్ తెలిపారు. అయితే, ఈ ప్రమాదంలో మూడు కోచ్‌లు మంటల్లో కాలిపోయినట్లు ఆయన వివరించారు. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదని, ఘటనపై దర్యాప్తు చేస్తున్నామని రైల్వే అధికారులు వెల్లడించారు. ఈ సంఘటనతో ఆ మార్గంలో రైళ్ల రాకపోకలకు కొద్దిసేపు అంతరాయం ఏర్పడింది. అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ప్రయాణికులను తమ గమ్యస్థానాలకు పంపించారు.



## ప్రభుత్వ ఉద్యోగులకు

# దీపావళి కానుక

- ప్రభుత్వ ఉద్యోగులకు ఒక నెల డీఏ పెంపు
- నవంబర్ 1 నుంచి పెరిగిన డీఏ అమలు
- ప్రభుత్వంపై నెలకు రూ. 160 కోట్ల అదనపు భారం
- పోలీసులకు ఈఎల్ బకాయిల విడుదలకు గ్రీన్ సిగ్నల్
- ఆర్టీసీ ఉద్యోగులకు దీపావళిలోగా ప్రమోషన్లు
- 60 రోజుల్లో ఉద్యోగుల ఆరోగ్య వ్యవస్థల మెరుగుదల

అమరావతి అక్టోబర్ 18 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులకు ముఖ్యమంత్రి చంద్రబాబు దీపావళి శుభవార్త అందించారు. ఉద్యోగులకు ఒక నెల కరువు భత్యం (డీఏ) పెంచుతున్నట్లు కీలక ప్రకటన చేశారు. పెంచిన డీఏను నవంబర్ 1వ తేదీ నుంచి వారి ఖాతాల్లో జమ చేయనున్నట్లు స్పష్టం చేశారు. ఉండవల్లిలోని తన నివాసంలో ఉద్యోగ సంఘాల నేతలు, మంత్రులతో సమావేశమైన అనంతరం సీఎం ఈ వివరాలను మీడియాకు

- తరువాయి 2లో..



## ప్రభుత్వంతో..

# చర్చలు సఫలం..

- ఏపీ విద్యుత్ ఉద్యోగుల నిరవధిక సమ్మె విరమణ
- ఉద్యోగ సంఘాల నేతలతో యాజమాన్యం, ప్రభుత్వ పెద్దలు సుదీర్ఘ చర్చలు
- పలు ప్రధాన డిమాండ్లను అంగీకరించిన యాజమాన్యం
- శుక్రవారం అర్ధరాత్రి 2 గంటల వరకూ సాగిన చర్చలు
- సమ్మె నోటీసులో పేర్కొన్న 29 డిమాండ్లలో మెజారిటీ అంశాలకు అంగీకరించిన యాజమాన్యం
- ఎపి సచివాలయంలో ఉద్యోగుల సమస్యలపై సుదీర్ఘంగా సాగిన మంత్రుల బృందం సమావేశం



అమరావతి అక్టోబర్ 18 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన వివిధ పెండింగ్ అంశాలపై ఎపి సచివాలయం 5వ భవనంలో మంత్రుల బృందం(జిఓఎం)ఆధ్వర్యంలో ఉద్యోగుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈసమావేశంలో రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాలు,వైద్య ఆరోగ్య శాఖల

- తరువాయి 2లో..

## ప్రతి ఇంటికీ

# 'రక్షిత' తాగునీరు

- అదే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- జల్ జీవన్ మిషన్ పనులపై పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్న పవన్ కళ్యాణ్
- తొలిసారి గ్రామీణ తాగు నీటి సరఫరా విభాగం మొత్తం సిబ్బందికి శిక్షణా తరగతులు
- శాఖ అంతర్గత సామర్థ్యం పెంపు లక్ష్యంగా ప్రణాళికలు
- నీటి శుద్ధి.. నాణ్యత.. సరఫరాకు అత్యంత ప్రాధాన్యం
- ఏడాదిలో రూ. 7,910 కోట్ల జల్ జీవన్ పనులకు శ్రీకారం
- శ్రీ పవన్ కళ్యాణ్ గారి కృషితో గడువు పొడిగించిన కేంద్ర ప్రభుత్వం



అమరావతి అక్టోబర్ 18 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

రాష్ట్రవ్యాప్తంగా జల్ జీవన్ మిషన్ పనులు వేగం పుంజుకున్నాయి. "ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు.. ప్రతి గ్రామానికి రక్షిత నీటి భద్రత" లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకువెళ్తోంది. గౌరవ ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు జల్ జీవన్ పనులు వేగవంతానికి పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. ప్రతి గ్రామీణ కుటుంబానికీ కుళాయి ద్వారా సురక్షితమైన తాగునీరు అందించడం ద్వారా ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించే

- తరువాయి 2లో..

## దళారీలను నమ్మి

# మోసపోవద్దు..

- టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు
- వీఐపీ దర్శనాల పేరుతో భక్తులను మోసం చేస్తున్న దళారులు
- టీటీడీ, మంత్రుల కార్యాలయాల అధికారులమని నమ్మబలుకుతున్న కేటుగాళ్లు
- దళారుల మాటలు నమ్మవద్దని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు విజ్ఞప్తి
- దర్శనం, వసతి కోసం అధికారిక వెబ్‌సైట్‌నే ఆశ్రయించాలని సూచన
- మోసగాళ్లపై ప్రత్యేక డ్రైవ్.. కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక
- దళారులు కనిపిస్తే విజిలెన్స్‌కు ఫిర్యాదు చేయాలని భక్తులకు పిలుపు

తిరుమల, అక్టోబర్ 18 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

తిరుమల శ్రీవారి దర్శనం విషయంలో భక్తులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, దళారుల మాయమాటలు నమ్మి మోసపోవద్దని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) చైర్మన్ బీఆర్

- తరువాయి 2లో..



## ఈసారి ధాన్యం కొనుగోలు

# పండుగలా జరగాలి

## మంత్రి నాదెండ్ల మనోహర్

- రైతులకు ఎలాంటి కష్టం రాకూడదన్న మంత్రి నాదెండ్ల
- ధాన్యం సేకరణపై ప్రభుత్వ పక్కా ప్రణాళిక
- గోనె సంచులు, రవాణా, లేబర్ సమస్యలు రాకుండా ముందస్తు ఏర్పాట్లు
- దళారులను అరికట్టేందుకు పోలీసులతో కలిసి ప్రత్యేక కార్యాచరణ
- పీడీఎస్ బియ్యం రీసైక్లింగ్‌కు పాల్పడితే మిల్లర్లపై కఠిన చర్యలు
- రైతులకు నచ్చిన మిల్లుకు ధాన్యం అమ్ముకునే పూర్తి స్వేచ్ఛ కల్పన

అమరావతి అక్టోబర్ 18 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఈ ఏడాది ధాన్యం కొనుగోలు కార్యక్రమం పండుగ వాతావరణంలో సాగాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

- తరువాయి 2లో..





## ఈ నెల 19 నుంచి 24 వరకు

# మంత్రి లోకేష్ ఆస్ట్రేలియా పర్యటన

- ఆస్ట్రేలియా వర్సిటీల్లో అధునాతన బోధనా పద్ధతులపై అధ్యయనం
- సీఐఐ పార్ట్‌నర్ షిప్ సమ్మిట్ విజయవంతంపై రోడ్ షోలకు హాజరు

అమరావతి అక్టోబర్ 18 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఈ నెల 19 నుంచి 24వ తేదీ వరకు ఆస్ట్రేలియాలో పర్యటించనున్నారు. స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్‌లో పాల్గొనాల్సిందిగా ఆస్ట్రేలియా ప్రభుత్వం తరపున ఆస్ట్రేలియా

- తరువాయి 2లో..

## పీజీ వైద్య విద్యలో

# కొత్తగా 106 సీట్లు

- పాత ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 46, కొత్త వాటిల్లో 60 సీట్లు చొప్పున
- మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడి

అమరావతి అక్టోబర్ 18 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ప్రభుత్వ వైద్య కళాశాలల్లో పీజీ వైద్య విద్యలో సీట్లు భారీగా పెరిగాయి. గైనిక్, జనరల్ మెడిసిన్, ఇతర స్పెషాల్టీ కోర్సుల్లో ప్రస్తుతం ఉన్న వాటి కంటే అదనంగా 106 సీట్ల (బ్రాడ్ స్పెషాల్టీ కోర్సులు) భర్తీకి జాతీయ వైద్య కమిషన్ ఆమోదం తెలిపిందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ నేడొక ప్రకటనలో వెల్లడించారు. ఇందులో 5 వైద్య కళాశాలల్లో కొత్తగా వచ్చిన సీట్లు 60 వరకు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం పీజీ వైద్య

- తరువాయి 2లో..



## ఈసారి ఆగ్నేయ బంగాళాఖాతంలో

# అల్పపీడనం...

- ఏపీలో బుధవారం నుంచి భారీవర్షాలు
- మంగళవారం నాటికి అల్పపీడనం
- గురువారం నాటికి వాయుగుండంగా బలపడే అవకాశం
- ఆదివారం 17 జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు
- ఉరుముల సమయంలో చెట్ల కింద ఉండొద్దని ప్రజలకు సూచన

2 లో..



## ఈ ఏడాదీ ప్రయాణంలోనే

# దీపావళి సెలబ్రేట్స్ : నారా లోకేశ్

### పెట్టుబడులే రాష్ట్రానికి ఇచ్చే దీపావళి కానుక అని వ్యాఖ్య

అమరావతి అక్టోబర్ 18 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఆంధ్రప్రదేశ్ యువతకు ఉపాధి, నైపుణ్య రంగాల్లో కొత్త అవకాశాలు సృష్టించడమే లక్ష్యంగా నారా లోకేశ్ ఆస్ట్రేలియా పర్యటనకు బయల్దేరారు. 'స్పెషల్ విజిటర్స్ ప్రోగ్రాం'లో భాగంగా ఏడు రోజుల

- తరువాయి 2లో..



తెలుగురాష్ట్రం దినపత్రిక

# సంపాదకీయం

## చీకటి వెలుగు

'చీకటి వెలుగుల రంగేళీ జీవితమే ఒక దీపావళి'.. అంటాడు ఆత్రేయ. అది జీవితమయినా, ప్రకృతయినా, సమాజమయినా రెండు వ్యతిరేక శక్తుల మేళవింపులోనే పయనముంటది. ఇది అందరికీ తెలిసిన విషయమే. ఒకటి లేకపోతే ఇంకొక దానికి ఉనికే ఉండదు. రెండూ ఉంటాయి. రెండింటి మధ్య నిరంతరం ఘర్షణా ఉంటుంది. అదెప్పుడూ ముందుకు పోవటానికే జరుగుతుంటుంది. ఇవి సూత్రాలు. వీటినలా ఉంచితే, వెలుగును విజయానికి, అభివృద్ధికి, శుభానికి సంకేతంగా చూస్తాము. చీకటిని కష్టానికి, నష్టానికి, అశుభానికి గుర్తుగా భావిస్తాము. ఇవన్నీ మన మానసికమైన విభజన భావనలే.మన కష్టానికి, అశుభాలకు, విజయాలకు, ఆనందాలకు వాటికీ ఏ సంబంధమూ లేదు. మానవుడు భాష, భావాలు అభివృద్ధి చేసుకున్నాక, వాటిని సంకేతంగా వ్యక్తీకరించడం నేర్చుకున్నాడు. వర్ణాలను, కాలాలను, ప్రకృతిని అన్నింటినీ తన భావ నిర్మాణంలోకి తెచ్చుకున్నాడు. అది మానవుడికే సాధ్యమైన పని. రూపకాలను, ఉపమానాలను, అన్ని భాషాలంకారాలనూ నూతన అనుభవంలోంచి వ్యాఖ్యానించి కవిత్వాన్ని కళల్ని నిర్మించుకున్నాడు.

జీవితం అర్థం కావటానికి ఉపయోగపడే సాధనాలివి. అయితే ఇప్పటికైనా మనం సరిగా అర్థం చేసుకున్నామా! ఏమో! అయితే దీపాల కాంతికి అమితమైన విలువ తెచ్చేది అమావాస్య చీకటే. దీపావళి ఒక అందమైన అలంకరణ. అలంకారం. అసలు చీకటి లేకపోతే వెలుగుకు విలువేముంది. కష్టం, కన్నీళ్ల తర్వాత పొందే సంతోష ఆనందాల తీవ్రత మరింత పెరుగుతుంది కదా! ఎప్పుడైనా పోరాటం చేసి సాధించిన ఫలితమే మహా సంతృప్తిని స్తుంది. అందుకే చెడుపై మంచి గెలుపునే పండుగ అంటాము. దీపాలు వెలిగించి వెలుగు నిండిందని సంబర పడిపోతాం. కానీ జీవితాలలో వెలుగులు నిండటానికి వెలగించాల్సినవి ఇంకా ఏవో ఉంటూనే ఉన్నాయి. సరిగా పరిశీలించాలి గానీ, వెలుగుల్లో చీకట్ల మొలకలున్నట్లే, చీకట్లలోనూ వెలుగు రేఖలు అస్పష్టంగా మెరుస్తుంటాయి. వెలుగు చీకట్లను మనమెలా ఆపాదించుకున్నా కష్ట సుఖాలలో, కష్టం లోంచే విలువైన అవసరమైన అనుభవాన్ని, జ్ఞానాన్ని పొందగలుగుతాము. గెలుపోటములు కూడా పాక్షికమైనవే. అందుకే కవులు కూడా చీకట్లను కూడా అద్భుతంగా వర్ణించారు.

దాశరథి తామసి పద్యంలో 'ఇరులు కోకిలములై ఎచ్చోట కూయునో, అచ్చోట మధు మాసమవతరించు/ ఇరులు తుమ్మెదలుగా ఏవేళ పాడునో ఆ వేళల వసంతమందగించు! ఇరులే మయూరమై ఎట నాట్యమాడునో అటనే నవాషాడమావహించు! ఇరులై ఉత్పలములై ఏనాడు పూచునో ఆరోజు కార్తీకమ్మాగమించు! ఇరులకన్న అందమెచట కానగరాదు, ఇరులె సౌఖ్యములకు దరులు సుమ్ము, ఇరులు లేని నాడు నరులు కానగరారు, నరులు లేనినాడు ధరణి లేదు' అని తేల్చేశాడు. చిక్కని చీకటి నిండిన కురులే ముఖానికి అందాన్ని స్తాయని కవి వర్ణిస్తాడు. ఎవరెన్ని రకాలుగా చెప్పినా ఉదయాన్నీ వెలుగును కోరుకుంటాము. ఇక్కట్లను చీకట్లుగా భావిస్తాము. మన అడుగులు ఎటువైపు పడుతున్నాయనే దాన్ని బట్టి వెలుగులా చీకట్లా అనేది తెలుస్తుంది. యువత పెద్ద సంఖ్యలో ఉన్న మనదేశంలో రోజురోజుకూ నిరుద్యోగం పెరిగిపోతున్నది. ఉపాధి దొరక్క సామాన్యులు నానాయాతన పడుతున్నారు. ఉన్న ఉద్యోగాలూ ఊడిపోతున్నాయి. ఉద్యోగ భద్రత లేకుండా పోయింది. ట్రంపు కొత్తగా మనపై వడ్డించిన సుంకాల వల్ల ఇక్కడి అనేక పరిశ్రమలు దివాళా తీసే పరిస్థితి వచ్చింది.

వ్యవసాయ రంగమూ సంక్షోభంలోకి పోతోంది. ఉత్పత్తులు పెరిగినా జీవనం దుర్భరమవుతున్నది. శ్రామికుల హక్కులు హరించివేయబడు తున్నాయి. మహిళల పరిస్థితి, వారి భద్రత ప్రశ్నార్థకంగా మారింది. వివక్షతలు పెరుగుతున్నాయి. విద్వేషం కోరలు చాస్తున్నది. ప్రశ్నించడం, రాజ్యాంగం కల్పించిన హక్కులను అడగడమే నేరమైపోయింది. సాక్షాత్తు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తినే బెదిరించి భౌతికదాడికి పాల్పడే సంఘటన ఆందోళన కలిగిస్తున్నది. ఆదాయాలు తగ్గి, ఉపాధి లేక అశేష సామాన్య జనం బతకడం కష్టమై, పెరుగుతున్న నిత్యావసర ధరలను చూసి బెంబేలెత్తుతున్న సన్నివేశంలో, దీపావళి శోభ జీవితాల్లోకి వచ్చినట్టుగా భావించగలుగుతామా! ప్రపంచంలో ఎటుచూసినా యుద్ధం, విధ్వంసాలు, హాహాకారాలు, కన్నీళ్లు కనబడుతుంటే వెలుగుల ఉత్సాహం మొలకేస్తుందా!అయినా కానీ, వీటన్నింటికి ప్రతిస్పందనగా గొంతుకలు లేస్తూనే ఉన్నాయి. ప్రతిఘటనకు అడుగులు పడుతూనే ఉన్నాయి. దాన్ని మనం ఆహ్వానించాలి. చీకటి వెలుగుల ఘర్షణ నిరంతరం సాగుతూనే ఉంటుంది.

## ప్రభుత్వ ఉద్యోగులకు దీపావళి కానుక




వెల్లడించారు. రాష్ట్ర అభివృద్ధిలో ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర చాలా కీలకమని ఈ సందర్భంగా చంద్రబాబు అన్నారు. తాజా డీఏ పెంపు నిర్ణయంతో ప్రభుత్వంపై ప్రతి నెలా రూ. 160 కోట్ల అదనపు ఆర్థిక భారం పడుతుందని, అయినప్పటికీ ఉద్యోగుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. "ఉద్యోగులంతా సంతోషంగా దీపావళి జరుపుకోవాలి. ఈ ఉత్సాహంతో రేపటి నుంచి మరింత బాగా పనిచేస్తారని ఆశిస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో కేవలం డీఏ పెంపు మాత్రమే కాకుండా పలు ఇతర అంశాలపై కూడా ప్రభుత్వం సానుకూల నిర్ణయాలు తీసుకుంది. పోలీసు సిబ్బందికి సంబంధించిన ఈఎల్ బకాయిల్లో మొదటి విడతగా రూ. 105 కోట్లను తక్షణమే విడుదల చేస్తామని, మిగిలిన మొత్తాన్ని జనవరిలో చెల్లిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. అలాగే, ఆర్టీసీ ఉద్యోగులు ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న సింగిల్ ప్రమోషన్‌ను దీపావళి కంటే ముందే పూర్తి చేస్తామని ప్రకటించారు. ఉద్యోగుల ఆరోగ్యానికి సంబంధించిన వ్యవస్థలను 60 రోజుల్లో క్రమబద్ధీకరిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. సీపీఎస్ రద్దు, పీఆర్‌సీ అమలు వంటి కీలక అంశాలపై త్వరలోనే చర్చించి పరిష్కరిస్తామని, ఈ విషయాల్లో ఎలాంటి దాపరికం లేకుండా పారదర్శకంగా వ్యవహరిస్తామని ఉద్యోగ సంఘాలకు భరోసా ఇచ్చారు. సంపద సృష్టిలో రాష్ట్రం దేశంలోనే రెండో స్థానంలో నిలవడం పట్ల సంతోషం వ్యక్తం చేసిన సీఎం, ఉద్యోగుల సహకారంతో రాష్ట్రాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్ణయాలపై ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి.

## ప్రభుత్వంతో చర్చలు సఫలం..

మంత్రులు పయ్యావుల కేశవ్,నాదెండ్ల మనోహర్,సత్యకుమార్ యాదవ్ ల ఆధ్వర్యంలో గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈసమావేశంలో ప్రధానంగా ఉద్యోగులకు సంబంధించి పెండింగ్ డిఏలు సహా ఇతర అంశాలపై మంత్రుల బృందం ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో సుదీర్ఘంగా చర్చించింది.ఈసమావేశంలో మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పూర్తి సానుకూలంగా,మానవతా దృక్పదంతో ఉన్నారని స్పష్టం చేశారు.ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ ఉద్యోగులు కూడా ప్రభుత్వంలో భాగమైనందున ఉద్యోగుల సమస్యలను తగిన రీతిలో పరిష్కరించేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నారని స్పష్టం చేశారు.మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ఉద్యోగులకు సంబంధించిన అంశాలపై గురువారం సియం ప్రత్యేకంగా మూడు గంటలపాటు మంత్రుల బృందం,అధికారులుతో చర్చించడం జరిగిందని తెలిపారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఆర్థికపరైన అనేక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సియం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని చెప్పారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ ఉద్యోగులకు సంబంధించిన అంశాలను పరిష్కరించే దిశలో ప్రభుత్వం తగిన కసరత్తు చేస్తోందని తెలిపారు.అందుకు సంబంధించి ఇప్పటికే జెఎస్సి సమావేశం నిర్వహించగా మరలా మంత్రుల బృందం సమావేశం ద్వారా ఉద్యోగుల సమస్యలన్నిటనీ తెల్సుకోవడం జరిగిందని అన్నారు.ఈరోజు అనగా శుక్రవారం సాయంత్రం ముఖ్యమంత్రి వర్యుల క్యాంపు కార్యాలయంలో సియం మంత్రుల బృందం,అధికారులతో ప్రత్యేకంగా సమీక్షించనున్నారని ఈసమావేశానికి ఉద్యోగ సంఘాల అధ్యక్షులు కూడా హాజరు కావాలని కోరారు. ఈసమావేశంలో సర్వీసెస్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్,ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పియూష్ కుమార్,పిఆర్ అండ్ ఆర్డి ముఖ్య కార్యదర్శి శశి భూషణ్ కుమార్, ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమల రావు,ఐటి శాఖ కార్యదర్శి కె.భాస్కర్, ఆర్థికశాఖ కార్యదర్శి వినయ్ చంద్,వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ వీరపాండ్యన్,సిడిఎంఏ జి.సంపత్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు. ఈసమావేశంలో గుర్తింపు పొందిందిన ఉద్యోగ సంఘాల అధ్యక్షులు,కార్యదర్శులు పాల్గొన్నారు.ఎపి ఎన్జిజిఓ అధ్యక్షులు ఎ.విద్యాసాగర్,ఎపి సచివాలయ ఉద్యోగుల సంఘం జనరల్ సెక్రటరి యు.మనోహర్,రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు,ఎస్టియు సాయి శ్రీనివాస్,పిఆర్టియు ఎం.కృష్ణయ్య, యుటిఎఫ్ ఎన్.వెంకటేశ్వర్లు, ఎపి టిఎఫ్ జి.హృదయరాజు,ఎపి గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కె.ఆర్ సూర్య నారాయణ,ఎపి ఉపాధ్యాయ సంఘం ఎస్.బాలాజి,ఎపి కోఆపరేటివ్ సర్వీస్ అసోసియేషన్ టివి.ఫణిపేర్రాజు,ఎపి గవర్నమెంట్ వెహికల్ డ్రైవర్స్ సెంట్రల్ అసోసియేషన్ ఎస్.శ్రీనివాసరావు, ఆల్ ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ క్లాస్ 4 ఎంప్లాయిస్ సెంట్రల్ అసోసియేషన్ ఎస్.మల్లేశ్వర రావు, ఎపి స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ పిఎస్ఎన్ శాస్త్రి,ప్రసాద రావు, స్టేట్ గవర్నమెంట్ ఫెన్సనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, ఆయా సంఘాల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికీ 'రక్షిత' తాగునీరు

విధంగా ప్రణాళికలు అమలు చేస్తున్నారు.

### సిబ్బంది సామర్థ్యాల పెంపు

నీటి నాణ్యత.. శుద్ధి.. సరఫరాలకు ప్రాధాన్యత ఇస్తూ మునుపెన్నడూ లేని విధంగా క్షేత్ర స్థాయిలో చిన్న ఉద్యోగి నుంచి రాష్ట్ర స్థాయిలోని ఉన్నత స్థాయి ఇంజినీర్ వరకు... గ్రామీణ రక్షిత తాగునీటి సరఫరా విభాగం సిబ్బందిలో అంతర్గత సామర్థ్యాలు పెంచేలా శిక్షణ ఇస్తున్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం జల్ జీవన్ మిషన్ లక్ష్యాలను దెబ్బ తీస్తే... గౌరవ ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారి కృషి, ప్రణాళిక జల్ జీవన్ మిషన్ కు కొత్త ఉత్సాహాన్ని ఇస్తోంది. గత ప్రభుత్వ ధోరణి కారణంగా నిధులు మురిగిపోయే పరిస్థితి తలెత్తగా.. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారి అభ్యర్థనలతో కేంద్రం జల్ జీవన్ మిషన్ పథకం నిర్దేశిత గడువు నాలుగేళ్లపాటు పొడిగించింది. ఐదు జిల్లాల పరిధిలో రూ.7,910 కోట్ల పనులను పథకం విస్తరణలో ప్రారంభించి, దానికి అనుగుణంగా పనులను చేస్తున్నారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే కోటి మంది దాహార్తి తీరుతుంది. రానున్న 30 ఏళ్ల కాలానికి, కోటీ 21 లక్షల 71 వేల మందికి రక్షిత మంచినీటి ఇవ్వాలన్న సంకల్పం నెరవేరుతుంది.

### ప్రకాశం జిల్లాలో అతి పెద్ద తాగునీటి ప్రాజెక్టు

జల్ జీవన్ మిషన్ పథకం కింద గత జులై 4వ తేదీ ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతానికి తాగు నీటి కష్టాలు తీర్చడమే లక్ష్యంగా 1,290 కోట్లతో మెగా ప్రాజెక్టుకు ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టుతో ఫ్లోరైడ్ సమస్యతో ఇబ్బందిపడుతున్న పశ్చిమ ప్రకాశం ప్రాంత ప్రజల తాగునీటి అవసరాలు తీరుతాయి. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రకాశం జిల్లా పరిధిలో ఇంత పెద్ద తాగునీటి ప్రాజెక్టు ప్రారంభించటం ఇదే ప్రథమం. దీంతో పాటు ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు, గుంటూరు, చిత్తూరు జిల్లాల్లో తాగు నీటి సరఫరా మెగా ప్రాజెక్టులు ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయి. ప్రతి పనిని శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్వయంగా పర్యవేక్షిస్తూ ముందుకు తీసుకువెళ్తున్నారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారి నిబద్ధత, దూరదృష్టితో గ్రామీణ తాగునీటి సరఫరా విభాగాన్ని మరింత బలోపేతం చేసే చర్యలు చకచకా ముందుకు సాగుతున్నాయి. ప్రతి ఇంటికి సురక్షితమైన జలాలు చేరేలా గ్రామీణ నీటి సరఫరా విభాగాన్ని సంసిద్ధం చేస్తున్నారు. మొట్ట మొదటిసారి సిబ్బంది అంతర్గత సామర్థ్యాన్ని పెంపొందించేందుకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. నీటి భద్రత, సుస్థిర నిర్వహణ, నీటి నాణ్యత పెంపు, నియంత్రణ, వ్యర్థ జలాల పునర్వినియోగం, క్షేత్ర స్థాయి పరిశీలన తదితర అంశాలపై శిక్షణ ఇస్తున్నారు. ఇప్పటికే రాష్ట్ర స్థాయిలో ఎస్.ఈ, ఈఈ స్థాయి అధికారి నుంచి జిల్లా స్థాయిలో డిప్యూటీ ఎంపీడీవోలు, ఏఈ స్థాయి వరకు సుమారు 1,400 మందికి శిక్షణ పూర్తి చేశారు. గ్రామ స్థాయి సిబ్బందికి నవంబర్, డిసెంబర్ నెలల్లో శిక్షణ ఇవ్వనున్నారు. తక్కువ ఖర్చుతో నాణ్యమైన తాగునీటి సరఫరాకి అవసరం అయిన సాంకేతికత వినియోగంపై కూడా సిబ్బందికి శిక్షణ ఇప్పిస్తున్నారు. సిబ్బందిలో నైపుణ్యం పెంపొందించడంతో పాటు జవాబుదారీతనం పెంచే విధంగా అంతర్గత శిక్షణ తరగతులకు శ్రీ పవన్ కళ్యాణ్ గారు శ్రీకారం చుట్టారు. గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి నిర్దేశిత జల్ జీవన్ మిషన్ లక్ష్యాలకు లోబడి... రోజుకి ప్రతి వ్యక్తికి 55 లీటర్ల సురక్షిత తాగు నీరు అందించాలన్న సంకల్పాన్ని కార్యరూపంలోకి తీసుకు వచ్చేందుకు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలో ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు జల్ జీవన్ మిషన్ పనులను ముందుకు తీసుకువెళ్తున్నారు.

## దళారీలను నమ్మి మోసపోవద్దు..

నాయుడు హెచ్చరించారు. వీఐపీ బ్రేక్ దర్శనాలు, ఆర్జిత సేవల వంటి అత్యంత డిమాండ్ ఉన్న టికెట్లు ఇప్పిస్తామంటూ కొందరు మోసగాళ్లు అమాయక భక్తులను లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మోసగాళ్లు తమను తాము టీటీడీ కార్యాలయాల్లో పనిచేసే అధికారులుగా, మంత్రులు లేదా ఇతర ప్రజాప్రతినిధుల పేషీ సిబ్బందిగా పరిచయం చేసుకుంటున్నారని చైర్మన్ వివరించారు. ఇలా భక్తులను నమ్మించి వారి నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసి మోసాలకు పాల్పడుతున్న ఘటనలు తమ దృష్టికి అనేకం వచ్చాయని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో భక్తులు ఎవరూ మధ్యవర్తులను ఆశ్రయించవద్దని ఆయన గట్టిగా విజ్ఞప్తి చేశారు. దర్శన టికెట్లు, వసతి గదుల కోసం కేవలం టీటీడీ అధికారిక వెబ్‌సైట్ ద్వారానే బుక్ చేసుకోవాలని బీఆర్ నాయుడు స్పష్టం చేశారు. మధ్యవర్తుల ద్వారా ప్రయత్నించి ఆర్థికంగా నష్టపోవద్దని సూచించారు. ఇప్పటికే భక్తులను మోసం చేస్తున్న దళారులను గుర్తించి, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు టీటీడీ ఒక ప్రత్యేక డ్రైవ్‌ను ప్రారంభించిందని ఆయన వెల్లడించారు. ఎవరైనా మధ్యవర్తులు తమను సంప్రదిస్తే, భక్తులు వెంటనే టీటీడీ విజిలెన్స్ విభాగానికి గానీ, స్థానిక పోలీసులకు గానీ సమాచారం అందించాలని కోరారు. అందరూ కలిసికట్టుగా తిరుమల పవిత్రతను కాపాడుకుందామని, క్షేత్రాన్ని దళారుల బారి నుంచి సురక్షితంగా ఉంచుదామని బీఆర్ నాయుడు పిలుపునిచ్చారు.

## ఈసారి ధాన్యం కొనుగోలు పండుగలా జరగాలి

సూచించారు. విజయవాడలోని హోటల్ వివాంతలో నేడు మంత్రి నాదెండ్ల అధ్యక్షతన అధికారులకు రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్ జరిగింది. ఈ వర్క్‌షాప్‌ను ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లై కార్పొరేషన్, సివిల్ సప్లై డిపార్ట్ మెంట్ సంయుక్తంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ, గత ఏడాది ధాన్యం కొనుగోలు సమయంలో క్షేత్రస్థాయిలో గుర్తించిన సమస్యలను ఈ ఏడాది ముందస్తు ప్రణాళికలతో పరిష్కరించుకోవాలని సూచించారు. ముఖ్యంగా గోనె సంచులు, లేబర్, ట్రాన్స్‌పోర్ట్ వంటి సదుపాయాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. గోనె సంచుల సరఫరాలో దళారులను అరికట్టడానికి జాయింట్ కలెక్టర్లు చొరవ తీసుకోవాలని, దీనికి సంబంధించి జిల్లా పోలీసు శాఖ నుంచి ప్రత్యేక విధివిధానాలు విడుదల చేస్తామని తెలిపారు. పీడీఎస్ బియ్యం రీసైక్లింగ్‌కు వ్యతిరేకంగా రైస్ మిల్లర్లు ఇచ్చిన హామీని అమలు చేయాలని అధికారులకు మంత్రి నిర్దేశించారు. ఈ అంశాన్ని అగ్రిమెంట్లలో స్పష్టంగా పొందుపరచాలని ఆదేశించారు. ఎఫ్ సీఐకి 60 రోజుల్లో బియ్యం సరఫరా చేసే రైస్ మిల్లులకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా పర్యవేక్షిస్తామని, ప్రతి అంశం డాష్‌బోర్డులో అందుబాటులో ఉంటుందని చెప్పారు. పారదర్శకంగా వ్యవహరించాలని ఆయన అధికారులు పిలుపునిచ్చారు. గత ఏడాది అకాల వర్షాల కారణంగా 30,000 టార్పాలను పంపిణీ చేసినట్లు గుర్తు చేస్తూ, ఈసారి కూడా అవసరాన్ని బట్టి ముందస్తుగా టార్పాలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. గత ప్రభుత్వంలో రైతులు ధాన్యం విక్రయంలో ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తు చేస్తూ, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఫార్మర్ ఫ్రెండ్లీ విధానాల ద్వారా రైతులకు స్వేచ్ఛను కల్పించిందని అన్నారు. రైతులు తమకు నచ్చిన మిల్లుకు, నచ్చిన సమయంలో ధాన్యం విక్రయించుకునే అవకాశం కల్పించామని చెప్పారు. రైతులు సులభంగా వాట్సాప్‌లో HI అని సందేశం పంపడం ద్వారా ధాన్యం విక్రయ ప్రక్రియలో చేరే సౌకర్యాన్ని కల్పించామని, విక్రయించిన 24 నుంచి 48 గంటలలోపే రైతు ఖాతాల్లో నగదు జమ చేసిన విషయాలను గుర్తు చేశారు. ఈ వర్క్‌షాప్‌లో పౌర సరఫరాల శాఖ కమిషనర్ సౌరబ్ గౌర్, సివిల్ సప్లై కార్పొరేషన్ వీసీ & ఎండీ ఢిల్లీ రావు, వ్యవసాయ శాఖ ఎండి మంజీర్ జిలాని, సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ ఆర్. గోవిందరావు, ఎఫ్ సీఐ జీఎం విజయ్ కుమార్ యాదవ్, ఆర్టీజీఎస్ సీఈవో ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని 26 జిల్లాల జాయింట్ కలెక్టర్లు, సివిల్ సప్లై డీఎంలు, డీఎస్ఓలు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఈ నెల 19 నుంచి 24 వరకు మంత్రి లోకేష్ ఆస్ట్రేలియా పర్యటన

హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్ ఇటీవల మంత్రి లోకేష్ కు ఆహ్వాన లేఖను పంపారు. మానవ వనరులు, సాంకేతిక, ఆర్థికాభివృద్ధి రంగాల్లో ఏపీ నాయకత్వాన్ని ప్రశంసించిన ఆస్ట్రేలియా ప్రభుత్వం.. ఈ మేరకు స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్ లో భాగస్వామ్యం కావాలని మంత్రి నారా లోకేష్ ను కోరింది. ఇందులో భాగంగా మంత్రి లోకేష్ ఈ నెల 19-24నడుమ ఆస్ట్రేలియాలోని వివిధ యూనివర్సిటీలను సందర్శించి అక్కడి అధునాతన విద్యావిధానాలపై అధ్యయనం చేస్తారు. దీంతోపాటు నవంబర్ 14,15 తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహించే సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ విజయవంతం చేయాలని కోరుతూ రోడ్ షోల్లో పాల్గొంటారు. ఆస్ట్రేలియా కాలమానం ప్రకారం 19వ తేదీ ఉదయం 11.30 గంటల ప్రాంతంలో సిడ్నీ చేరుకుంటారు. సాయంత్రం 5 నుంచి 8 గంటల వరకు సిడ్నీ క్రికెట్ గ్రౌండ్స్ ఆవరణలో తెలుగు డయాస్పోరా సమావేశంలో పాల్గొంటారు. 20వ తేదీ ఉదయం 9 గంటలకు రాండ్విక్ లోని యూనివర్సిటీ ఆఫ్ న్యూసౌత్ వేల్స్ ను సందర్శిస్తారు. మధ్యాహ్నం ఒంటిగంటకు బిజినెస్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రేలియా ఆధ్వర్యాన న్యూసౌత్ వేల్స్ ఎంపీలు, బిజినెస్ ఎగ్జిక్యూటివ్ ల సమావేశంలో పాల్గొంటారు. సాయంత్రం 3 గంటలకు ఆస్ట్రేలియా స్కిల్స్ & ట్రైనింగ్ మంత్రి ఆండ్రూ గిల్స్ తో కలిసి TAFE NSW Ultimo క్యాంపస్ ను సందర్శిస్తారు. సాయంత్రం 6.30 గంటలకు NSW పార్లమెంట్ హౌస్ ఆవరణలో ఆస్ట్రేలియా ఇండియా బిజినెస్ కౌన్సిల్ ప్రతినిధులతో నిర్వహించే సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ రోడ్ షోలో పాల్గొంటారు. 21వ తేదీన ఉదయం 8.30 గంటలకు పర్రమట్టలో సీఫుడ్స్ ఇండస్ట్రీ ఆస్ట్రేలియా నిర్వహించే సెంటర్ ఫర్ ఆస్ట్రేలియా ఇండియా రిలేషన్స్ (CIAR) ఆక్వా ప్రతినిధుల సమావేశంలో పాల్గొంటారు. 11 గంటలకు వెస్ట్రన్ సిడ్నీ యూనివర్సిటీ (WSU)ని సందర్శించి సీనియర్ ఎగ్జిక్యూటివ్స్, వ్యవసాయ సాంకేతిక నిపుణులతో సమావేశమవుతారు. మధ్యాహ్నం 2 గంటలకు న్యూసౌత్ వేల్స్ ఇన్నోవేషన్, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి అనౌలాక్ చాంథివోంగ్, స్కిల్స్, టెరిటరీ ఎడ్యుకేషన్ మంత్రి స్టీవ్ వాన్ తో సమావేశమవుతారు. 22వ తేదీన ఉదయం 9 గంటలకు గోల్డ్ కోస్ట్ సౌత్ పోర్టులోని గ్రిఫిత్ యూనివర్సిటీని సందర్శిస్తారు. మధ్యాహ్నం 2 గంటలకు బ్రిస్బేన్ లో క్వీన్స్ లాండ్ ట్రేడ్ అండ్ ఇన్వెస్టిమెంట్ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొంటారు. 3 గంటలకు క్వీన్స్ ల్యాండ్ మంత్రితో సమావేశమవుతారు. సాయంత్రం 4 గంటలకు ఆంధ్రప్రదేశ్ లో అధునాతన స్పోర్ట్స్ స్టేడియం నిర్మాణంపై ఆర్కిటెక్ట్ లీడర్ షిప్ టీమ్ తో భేటీ అవుతారు. 23వ తేదీ ఉదయం 9.30 గంటలకు యూనివర్సిటీ ఆఫ్ మెల్ బోర్న్ ను సందర్శిస్తారు. మధ్యాహ్నం 2 గంటలకు విక్టోరియన్ స్కిల్స్ మంత్రి బెన్ కరోల్, ఎకనమిక్ గ్రోత్ & జాబ్స్ మంత్రి డానీ పియర్సన్ తో సమావేశమవుతారు. సాయంత్రం 4.30 గంటలకు యర్రా వ్యాలీలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన వైన్ ఇండస్ట్రీని సందర్శించి, అనంతరం ట్రెజరీ వైన్స్ ఎస్టేట్ ప్రతినిధులతో సమావేశమవుతారు. 24వ తేదీన ఉదయం 9గంటలకు మెల్ బోర్న్ లో ఆస్ట్రేలియన్ ట్రేడ్ ఇన్వెస్ట్ మెంట్ కమిషన్ ఆధ్వర్యాన ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ పై రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొంటారు. 11.30 గంటలకు మెల్ బోర్న్ గ్రాండ్ హయత్ హోటల్ లో ఏఐబీసీ ఆధ్వర్యాన సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ రోడ్ షోలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2 గంటలకు విక్టోరియా క్రికెట్ గ్రౌండ్ ను సందర్శించి స్పోర్ట్స్ టెక్నాలజీ, మౌలిక సదుపాయాలను పరిశీలిస్తారు. 24వ తేదీ రాత్రి మెల్బోర్న్ నుంచి బయలుదేరి 25వ తేదీ రాత్రికి హైదరాబాద్ చేరుకుంటారు.

## పీజీ వైద్య విద్యలో కొత్తగా 106 సీట్లు

విద్యలో ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 1,763 బ్రాడ్ స్పెషాల్టీ, 4 డిప్లొమా కోర్సు సీట్లు ఉన్నాయి. రాష్ట్రం లోని ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఈ సీట్ల కేటాయింపు విషయమై కేంద్ర ఆరోగ్య శాఖా మంత్రి శ్రీ జేపీ నడ్డాతో మంత్రి సత్యకుమార్ యాదవ్ స్వయంగా మాట్లాడారు.

### జనరల్ మెడిసిన్, గైనిక్ కోర్సుల్లో 20 వంతున...!

కిందటేడాది చివర్లో కూటమి ప్రభుత్వం పీజీ వైద్య విద్యలో అదనపు సీట్ల మంజూరుకు అనుమతి కోరుతూ నేషనల్ మెడికల్ కౌన్సిల్(ఎన్ఎంసి) కి కళాశాలల వారీగా దరఖాస్తు చేసింది. ఈ మేరకు ఎన్ఎంసీ నుంచి తాజాగా వచ్చిన సమాచారంలో 11 ప్రభుత్వ వైద్య కళాశాలల్లో కలిపి 106 సీట్లు కొత్తగా వచ్చాయి. మొత్తమ్మీద జనరల్ మెడిసిన్ కోర్సులో 20, గైనిక్లో 20, పీడియాట్రిక్-26, ఎనస్థీషియా-12, రేడియాలజీలో 4, ఇతర విభాగాల్లో మరికొన్ని సీట్లు ఎన్ఎంసి మంజూరు చేసింది.

### కొత్త 5 కళాశాలలకు తొలిసారిగా..

కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలలకు పీజీ సీట్లు తొలిసారిగా వచ్చాయి. మచిలీపట్నం కళాశాలలో 12, నంద్యాల-16, రాజమహేంద్రవరం-16, విజయనగరం-12, ఏలూరు వైద్య కళాశాలలో నాలుగు చొప్పున సీట్లు కొత్తగా ఎన్ఎంసి కేటాయించింది.

### పాత కళాశాలల్లో...

గుంటూరు మెడికల్ కళాశాలలో రేడియోలజీ 4, ఆంధ్ర మెడికల్ కళాశాలలో ఎమర్జెన్సీ మెడిసిన్ 4, పీడియాట్రిక్ లో 4 చొప్పున సీట్లు వచ్చాయి. అనంతపురం వైద్య కళాశాలకు - 15, కడప - 7, కర్నూల్ -4, శ్రీకాకుళం కళాశాలకు 8 చొప్పున సీట్లు అదనంగా వచ్చాయి.

### తిరుపతి స్విమ్స్ కు 13 సీట్లు

తిరుపతి స్విమ్స్ కు మరో 13 పీజీ వైద్య విద్యలో సీట్లకు ఎన్ఎంసీ ఆమోదం తెలిపింది. ఎనస్తీషియా, ఈఎన్టీ, గైనిక్, ఆర్థో, ఆప్తమాలజీ, పీడియాట్రిక్స్ కోర్సుల్లో ఈ సీట్లు ఉన్నాయి.

## ఈ ఏడాదీ ప్రయాణంలోనే దీపావళి సెలబ్రేట్స్ : నారా లోకేశ్

పాటు ఈ పర్యటన కొనసాగనుంది. ఈ పర్యటన ద్వారా రాష్ట్రానికి కొన్ని ఆస్ట్రేలియన్ కంపెనీల పెట్టుబడులను తీసుకురాగలిగితే, అదే మన ప్రజలకు ఉత్తమమైన దీపావళి కానుక అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. "ఆంధ్రప్రదేశ్ యువత భవిష్యత్తు, రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా నేను ఈ రోజు ఆస్ట్రేలియా పర్యటనకు బయల్దేరాను. 'స్పెషల్ విజిటర్స్ ప్రోగ్రామ్' కింద ఏడు రోజుల పాటు ఇక్కడ పర్యటించనున్నాను. ఈ పర్యటన ముఖ్య ఉద్దేశం మన యువతకు అంతర్జాతీయ స్థాయిలో కొత్త అవకాశాల ద్వారాలు తెరవడమే. ఇందులో భాగంగా ఆస్ట్రేలియాలోని ప్రముఖ యూనివర్సిటీల అధిపతులు, టాప్ కంపెనీల సీఈఓలు, నైపుణ్యాభివృద్ధి శాఖ మంత్రులతో సమావేశం కాబోతున్నాను. ఈ చర్చల ద్వారా మన రాష్ట్ర యువతకు ఉన్నత విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో ఎదురవుతున్న సవాళ్లను అధిగమించేందుకు ఒక మార్గం సుగమం చేయాలనేది నా సంకల్పం. అదే సమయంలో, అమెరికా టారిఫ్‌ల కారణంగా ఇబ్బందులు పడుతున్న మన సముద్ర ఉత్పత్తుల ఎగుమతిదారులకు అండగా నిలవాలనుకుంటున్నాను. వారికి కొత్త మార్కెట్లను అన్వేషించేందుకు ఆస్ట్రేలియన్ సీఫుడ్ అసోసియేషన్‌తో ప్రత్యేకంగా సమావేశమై చర్చిస్తాను. అలాగే, ఇక్కడ ఎంతో ఉత్సాహంగా ఉండే మన తెలుగు ప్రవాసులతో కూడా కాసేపు సమయం గడపనున్నాను. వారి ఆలోచనలు, సలహాలు నాకు ఎప్పుడూ కొత్త శక్తిని ఇస్తాయి. ఈ ఏడాది కూడా సీఐఐ రోడ్‌షో కారణంగా దీపావళిని ప్రయాణంలోనే జరుపుకోవాల్సి వస్తోంది. కానీ, ఈ పర్యటన విజయవంతమై కొన్ని ఆస్ట్రేలియా కంపెనీలు మన ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తే, మన ప్రజలకు అంతకంటే విలువైన పండుగ బహుమతి మరొకటి ఉండదు. అదే నేను కోరుకునే అసలైన పండుగ" అని లోకేశ్ వివరించారు.

## ఈసారి ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం

అమరావతి అక్టోబర్ 18 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఆంధ్రప్రదేశ్ ప్రజలకు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్‌డీఎంఏ) ఒక ముఖ్యమైన హెచ్చరిక జారీ చేసింది. బుధవారం నుంచి రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడనున్న అల్పపీడనం దీనికి కారణంగా పేర్కొంది. ఈ మేరకు ఏపీఎస్‌డీఎంఏ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ వివరాలను వెల్లడించారు. ఉపరితల ఆవర్తన ప్రభావంతో మంగళవారం నాటికి ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని ఆయన స్పష్టం చేశారు. ఇది మరింత బలపడి గురువారం నాటికి దక్షిణమధ్య, పశ్చిమమధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా మారవచ్చని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. దీని ప్రభావంతో ఆదివారం నుంచే పలు ప్రాంతాల్లో వర్షాలు మొదలవుతాయని ఆయన చెప్పారు. ముఖ్యంగా శ్రీకాకుళం, విజయనగరం, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, అనంతపురం, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని పేర్కొన్నారు. మిగిలిన జిల్లాల్లోనూ అక్కడక్కడా తేలికపాటి జల్లులు కురిసే అవకాశం ఉందని వివరించారు. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రఖర్ జైన్ సూచించారు. ఉరుములు, మెరుపులతో వర్షం పడుతున్నప్పుడు ఎట్టి పరిస్థితుల్లోనూ చెట్ల కింద ఆశ్రయం పొందవద్దని హెచ్చరించారు. సురక్షితమైన భవనాల్లో ఉండటం శ్రేయస్కరమని తెలిపారు. కాగా, శనివారం సాయంత్రం 5 గంటల సమయానికి రాష్ట్రంలో పలుచోట్ల వర్షపాతం నమోదైందని ఏపీఎస్‌డీఎంఏ తెలిపింది. విజయనగరం జిల్లా నెల్లిమర్లలో 49.7 మిల్లీమీటర్లు, కృష్ణా జిల్లా ఘంటసాలలో 44.7 మిల్లీమీటర్లు, తిరుపతి జిల్లాలో 27.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు వెల్లడించింది.

# అమీన్ పీర్ దర్గా ఉర్సు మహోత్సవాలకు సీఎం చంద్రబాబుకు అహ్వానం

## ముఖ్యమంత్రిని కలిసిన కడప అమీన్ పీర్ దర్గా పీఠాధిపతి

**అమరావతి, అక్టోబర్ 18 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**
కడప అమీన్ పీర్ దర్గా ఉర్సు మహోత్సవాలకు రావాల్సిందిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఆహ్వానించారు. సీఎం చంద్రబాబును కడప అమీన్ పీర్ దర్గా పిఠాధిపతి హజ్రత్ కేఎస్ఎస్ అరిఫుల్లా హుస్సేనీ కలిసి ఆహ్వానం అందించారు. జాతీయ స్థాయిలో పేరొందిన ఈ ఉర్సు మహోత్సవాలు వచ్చే నెల 5వ తేదీ నుంచి 10వ తేదీ వరకు జరుగుతున్నాయని... ఈ ఉర్సు మహోత్సవాలకు తప్పనిసరిగా హాజరుకావాలని ముఖ్యమంత్రిని కోరారు. ఉర్సు మహోత్సవ ఏర్పాట్లు ఏ విధంగా జరుగుతున్నాయని సీఎం వారిని అడిగి తెలుసుకున్నారు. ఉర్సు మహోత్సవాలకు సహకారం అందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో అమీన్ పీర్ దర్గా మేనేజర్ మొహమ్మద్ అలీ ఖాన్, బాఖీ ఉల్లాఖాన్ తదితరులు ఉన్నారు.



# ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలి

### ప్రభుత్వ విప్, శాసన సభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్

**తాడేపల్లిగూడెం, అక్టోబర్ 18 (తెలుగురాష్ట్రం విలేకరి):**
ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ సూచించారు. పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన గౌతమి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని ఆయన శనివారం ప్రారంభించగా, వివిధ వైద్య విభాగాలను మాజీ ఎమ్మెల్యే డీసీసీబీ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్, తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్ వలవల మల్లిఖార్జునరావు (బాబ్జి), ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జడ్పీ చైర్మన్ ఘంటా పద్మశ్రీ, భాజాపా నియోజకవర్గ ఇన్చార్జ్ ఈతకోట భీమ శంకరరావు (తాతాజీ),, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, తెదేపా రాష్ట్ర కార్యదర్శి గొర్రెల శ్రీధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల సౌకర్యార్థం అధునాతన వసతులతో కూడిన గౌతమి మల్టీ స్పెషాలిటీ నిర్మించటం అభినందనీయమని కొనియాడారు. వైద్యాన్ని కేవలం వ్యాపారంగా చూడకుండా కష్టాల్లో ఉన్న నిరుపేదలకు అవసరమైన వైద్య సేవలను ఉచితంగా అందిస్తూ ప్రజల మన్ననలు పొందాలని వివరించారు. ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ ఎన్.వి.రామకృష్ణ, డాక్టర్ యర్రా మాధురి, ఎస్ గౌతమి శ్రీనివాస్, కవల సత్యనారాయణ, జి.శ్రీనివాస్, డాక్టర్ తాడేపల్లి వంశీ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ ఆస్పత్రిని ఏర్పాటు చేశామని తెలిపారు. తాడేపల్లిగూడెంలో ఎక్కడ లేని విధంగా అదునాతన సాంకేతిక పరికరాలతో ఆపరేషన్లు, శస్త్ర చికిత్సలు నిర్వహిస్తామని తెలిపారు. మొదటి మూడు నెలలు ఓపి ఉచితంగా చూడటంతో పాటు మందులు, టెస్టులకు సంబంధించిన వాటిలో బాధితులకు రాయితీలు కల్పిస్తామని చెప్పారు. గైనకాలజీ, అధునాతన టెక్నాలజీతో కొట్టిన లాప్రోస్కోపీ వంటి సేవలను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. అనుభవజ్ఞులైన ఆర్థోపెడిక్,వైద్య సిబ్బంది ఉన్నారని, వారు ఎంతటి కష్టతరమైన కేసులను ఎల్లవేళలా చూస్తారని తెలిపారు. ఈ ఆసుపత్రి ద్వారా ఆరోగ్యశ్రీ సేవలు కూడా అందిస్తున్నామని చెప్పారు. చిన్నపిల్లల డాక్టర్ తోపాటు గుండెకు సంబంధించిన వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. వెంటిలెటర్లు, ఆక్సిజన్ కు సంబంధించిన అధునాతన పరికరాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఈ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ద్వారా అందించే వైద్య సేవలను నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు వివరించారు. ముందుగా అతిథులను ఆసుపత్రి వైద్యులు శాలువ, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ ఈ కార్యక్రమంలో పాలూరి వెంకటేశ్వరరావు, దాసరి అప్పన్న, దాసరి కృష్ణవేణి, కిలపర్తి వెంకట్రావు, ఆకాశపు, స్వామి ఆకాశపు శ్రీనివాస్, పోతుల అన్నవరం, గంధం సతీష్, దువ్వాడ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి.నాగదేవి తదితరులు పాల్గొన్నారు.






జగ్గంపేట శాసనసభ్యులు మరియు టీటీడీ మెంబరు శ్రీ జ్యోతుల నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు
అమలాపురం అక్టోబర్ 18
(తెలుగురాష్ట్రం ప్రతినిధి)

## తుపాన్ ముందస్తు హెచ్చరిక...



**అమలాపురం, అక్టోబర్ 18(తెలుగురాష్ట్రం ప్రతినిధి):**
వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం అక్టోబర్ 21 మధ్యాహ్నం నుండి దక్షిణ మధ్య బంగాళాఖాతంలో తీవ్ర వాతావరణ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ రావిరాల మహేష్ కుమార్ తెలిపారు. మత్స్యకారులు సముద్రంలో చేపల వేటకు వెళ్లవద్దు అని, సముద్రంలో ఉన్నవారు 21వ తేదీ లోపు తీరానికి రావాలని వాతావరణ మార్పులు గమనించి జాగ్రత్తలు పాటించాలని అత్యవసర పరిస్థితుల్లో మత్స్యశాఖ లేదా రెవెన్యూ అధికారులను సంప్రదించలాని కోరారు.

# విద్యతోనే ఉన్నత శిఖరాల అధిరోహణ

### జాతీయ బాలికల దినోత్సవం సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు



**అమలాపురం అక్టోబర్ 18 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**
జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా అల్లవరం హైస్కూల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు. ఈ సందర్భంగా పరీక్షలలో ఉత్తీర్ణులైన బాలికలకు బహుమతి ప్రధానం చేసిన ఎమ్మెల్యే ఆనందరావు, అనంతరం జరిగిన సామూహిక శ్రీమంతాల కార్యక్రమంలో పాల్గొని గర్భిణీలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ సత్తిబాబు రాజు, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ కడలి వెంకటేశ్వరరావు, మట్ట మహాలక్ష్మి ప్రభాకర్, దాట్ల గోపిరాజు,గుబ్బల ప్రసాద్, పచ్చిమాల ఏడుకొండలు, ఇసకోను సాంబ, కంకిపాటి గోపి, కంకిపాటి వీరబాబు మరియు తదితరులు పాల్గొన్నారు



# ప్రకృతిని పరిరక్షిద్దాం...

### కొంకాపల్లి హైస్కూల్ లో మొక్కలు నాటిన ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు





**అమలాపురం అక్టోబర్ 18 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**
స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా అమలాపురం కొంకాపల్లి హైస్కూల్ లో మొక్కలు నాటిన ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు జిల్లా కలెక్టర్ శ్రీ మహేష్ కుమార్, ఆముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు. అనంతరం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సైకిల్ ర్యాలీలో పాల్గొన్న గౌరవ ఎమ్మెల్యే గారు, జిల్లా కలెక్టర్.ఈ కార్యక్రమంలో %ూఎఎ% చైర్మన్ రెడ్డి నాగేంద్ర మణి, మట్ట మహాలక్ష్మిప్రభాకర్, కమిషనర్ నిర్మల్ కుమార్ మరియు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు



## తల్లి సమానమైన కాసులమ్మ ఇక లేరు...!

### పార్థీవ దేహానికి నివాళులర్పించిన పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు-దుఃఖసమయంలో కుటుంబాన్ని పరామర్శించిన నేతలు.





**చింతపల్లి, అక్టోబర్ 18 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి)**
: మన్యవాసి గాస్పెల్ ఫెలోషిప్ వ్యవస్థాపకుడు డా. పాతుని దేవిడ్ రాజు సతీమణి పాతుని కాసులమ్మ (56) శుక్రవారం రాత్రి అనారోగ్యంతో తుదిశ్వాస విడిచారు. ఈ విషాద వార్త తెలిసిన వెంటనే పాడేరు నియోజకవర్గ వైకాపా శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వరరాజు శనివారం చింతపల్లి మండల కేంద్రానికి చేరుకుని కాసులమ్మ పార్థీవ దేహాన్ని దర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు పాస్టర్ డా. డేవిడ్ రాజును ఓదార్చి, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. తల్లి సమానమైన కాసులమ్మ పవిత్రాత్మకు పరలోక శాంతి చేకూర్చాలని దేవుణ్ణి ప్రార్థిస్తున్నాను అని అన్నారు. ఈ సందర్భంగా మాజీ శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, చింతపల్లి ఎంపీపీ కోరాబు అనూష దేవి, స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత, వైకాపా ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్, క్రిస్టియన్ మైనారిటీ జిల్లా అధ్యక్షుడు వసుపరి తిమోతి, మండల వైకాపా అధ్యక్షుడు పాంగి గణబాబు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని కాసులమ్మకు పుష్పగుచ్ఛాలతో నివాళులర్పించారు. కాసులమ్మ అంత్యక్రియలు శనివారం చింతపల్లిలో క్రిస్టియన్ సాంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు, భక్తులు, బంధువులు, అనుచరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థించారు.

## వంతమామిడి గ్రామంలో సిమెంట్ రహదారి నిర్మాణానికి శంకుస్థాపన!

### గ్రామాల అభివృద్ధే లక్ష్యం ఎంపీపీ అనూష దేవి





**చింతపల్లి, అక్టోబర్ 18 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి):**
అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం తాజంగి పంచాయతీ పరిధిలోని వంతమామిడి గ్రామంలో సిమెంట్ రహదారి నిర్మాణానికి మండల పరిషత్ అధ్యక్షురాలు కోరాబు అనూష దేవి శంకుస్థాపన చేశారు. స్థానిక సర్పంచ్ వంతల మహేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 50 వేల రూపాయలు పంచాయతీ నిధుల నుండి, 1.50 లక్షల రూపాయలు మండల పరిషత్ నిధుల ద్వారా మొత్తం రూ.2 లక్షలతో 150 మీటర్ల సిమెంట్ రహదారి నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఎంపీపీ అనూష దేవి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి గ్రామాన్ని మౌలిక సదుపాయాలతో తీర్చిదిద్దడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామ ప్రజల సౌకర్యార్థం సిమెంట్ రహదారులు నిర్మించడం ద్వారా రాకపోకలు సులభతరం అవుతాయని పేర్కొన్నారు. ప్రజలు ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. గ్రామ ప్రజల సహకారంతో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని సంకల్పించామన్నారు. గ్రామంలో రహదారులు, డ్రెయినేజీ, త్రాగునీటి సదుపాయాలు మెరుగుపరచేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, టిడిపి మండల ఉపాధ్యక్షుడు ఆంద్రాబు లక్ష్మయ్య, ఉప సర్పంచ్ రవి, వార్డు సభ్యుడు కిలో సదాశివ, కూటమి నాయకులు, గ్రామ పెద్దలు, మహిళాలు పాల్గొన్నారు.

## మండల అభివృద్ధిని అడ్డుకోవడానికే తహశీల్దార్ బదిలీ!

### నిజాయితీగా పనిచేసే అధికారులపై కూటమి కక్షసాధన.

### ఎంపీపీ అనూష దేవి, జడ్పీటీసీ బాలయ్య ఆగ్రహం.



**చింతపల్లి, అక్టోబర్ 18 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి):**
మూడునెలలు కూడా పూర్తి కాకముందే చింతపల్లి మండల తహశీల్దార్‌ను అకస్మాత్తుగా బదిలీ చేయడంపై మండల నాయకులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ బదిలీ వెనుక రాజకీయ స్వార్థం ఉందని మండల పరిషత్ అధ్యక్షురాలు కోరాబు అనూష దేవి, జడ్పీటీసీ పోతురాజు బాలయ్య సంయుక్త ఆరోపించారు. తహశీల్దార్ బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి మండలంలోని రెవెన్యూ సమస్యల పరిష్కారంలో చురుకైన చర్యలు తీసుకుంటూ, ప్రజా ఫిర్యాదులను నిష్పాక్షికంగా పరిష్కరించిన ఆయన సేవలను ప్రజలు ప్రశంసిస్తున్న తరుణంలో బదిలీ చేయడం అన్యాయం అని వారు పేర్కొన్నారు. గిరిజన ప్రాంతంలో చిత్తశుద్ధితో పనిచేసే అధికారులను లక్ష్యంగా చేసుకోవడం కూటమి ప్రభుత్వానికి అలవాటు అయింది. గిరిజనులకు ఉపాధినీ ఇచ్చే కాఫీ ప్రాసెసింగ్ యూనిట్‌ను మైదాన ప్రాంతాలకు తరలించడం, గిరిజన యువతకు మెగా డీఎస్ పేరుతో మోసం చేయడం, ఇప్పుడు తహశీల్దార్ బదిలీ చేయడం ఇవి గిరిజన వ్యతిరేక చర్యలేనని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ బదిలీ వెనుక కూటమి నాయకుల అస్త్రముందని, గిరిజన ప్రాంత అభివృద్ధిని అడ్డుకోవడమే వారి లక్ష్యమని వారు అన్నారు. తహశీల్దార్ బదిలీని వెంటనే రద్దు చేయాలని, లేకపోతే అన్ని ప్రజాసంఘాలతో కలసి తీవ్ర ఉద్యమానికి దిగుతామని హెచ్చరించారు.

https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక

## చింతలపూడి మండలం లో ఎక్సైజ్ దాడులలో నాట సార..

**చింతలపూడి అక్టోబర్ 18 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ & ఎక్సైజ్ ,ఏలూరు శ్రీమతి. బి.శ్రీలత , అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ & ఎక్సైజ్ , ఎన్ఫోర్స్మెంట్ , ఏలూరు శ్రీ. కె.వి.ఎన్.ప్రభు కుమార్ , మరియు డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ & ఎక్సైజ్ ఆఫీసర్, ఏలూరు జిల్లా , ఏలూరు శ్రీ. ఏ.ఆవులయ్య వారి ఆదేశాలు ప్రకారము చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఎక్సైజ్ అధికారులు మరియు సిబ్బంది కలిసి చింతలపూడి మండలం కొవ్వూరుగూడెం గ్రామము లో ఎక్సైజ్ నేరములు కొరకు దాడులు నిర్వహించగా , కొవ్వూరు మరియమ్మ అను మహిళ వద్ద నుండి లీటరు నాటు సారాయి ను స్వాధీన పరచుకొని , ఆ మహిళ పై కేసు నమోదు చేయడమైనది!అలాగే ఈ రోజు చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ పరిధి లోని పలు మద్యం షాపులను మరియు ఒక రెస్టారెంట్ అండ్ బార్ లో ప్రభుత్వము ప్రవేశ పెట్టిన సురక్షా యాప్ ద్వారా మద్యం బాటిల్స్ ను స్కాన్ చేసి సేల్ చేయవలసినదిగా మరియు ఎక్సైజ్ షాపు మరియు బార్ రూల్స్ లను తప్పనిసరిగా పాటించవలసినదిగా, సూచించడమైనది! ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ ఎస్.ఐ.అబ్దుల్ ఖలీల్ , జె.జగ్గారావు మరియు సిబ్బంది పాల్గొన్నారని చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ సి.ఐ.పి.

## ఘనంగా ధన్వంతరి జయంతి వేడుక

**చింతలపూడి అక్టోబర్ 18 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**






కంద్రికగూడెం శుభలేఖ కల్యాణ మండపంలో ఉద్యోగ సంఘాల జేఏసీ నాయకులు లంక వెంకటేశ్వరరావు అధ్యక్షతన, ఏలూరు జిల్లా నాయీబ్రాహ్మణ సేవా సంఘం మరియు ఉద్యోగుల సంక్షేమ సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో ధన్వంతరి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఘంటా పద్మ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్నారు. ఎమ్మెల్యే బడేటి చంటి , కార్పొరేటర్ నూర్జహాన్, పెద్దబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ ఎ "ధన్వంతరి జయంతి ఆరోగ్యానికి, ఆయుర్వేదానికి ప్రతీక. మన సమాజంలో ఆరోగ్య సదుపాయాలు అందరికీ చేరేలా కృషి చేయడం మనందరి బాధ్యత. ఆరోగ్యమే మహాభాగ్యం అనే సూత్రాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించాలి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డీజీపీ పూర్ణచంద్రరావు , ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు , రాష్ట్ర వడ్డీ కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి ఘంటసాల వెంకట లక్ష్మి , బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు. ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, నాయీబ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు, మహిళా ప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ధన్వంతరి జయంతి వేడుకలను విజయవంతం

## లింగపాలెంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర





**లింగపాలెం అక్టోబర్ 18 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

లింగపాలెం మండలం లింగపాలెం గ్రామపంచాయతీ నందు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించట జరిగినది ఈ రోజు కార్యక్రమంలో స్వచ్ఛమైన గాలి ఆరోగ్యమైన జీవనం పై వినియోగించుటలో పౌరుల పాత్ర మరియు అందరి బాధ్యత మరియు పరిరక్షించటంలో అందరు భాగస్వామ్యం కావాలని, గ్రామాల్లో పరిశుభ్రత ఉంటేనే ప్రజలు ఆరోగ్య ప్రమాణాలు అభివృద్ధి చెందుతాయని కావున గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని ప్రజలకు స్వచ్ఛమైన గాలి ఆరోగ్యకరమైన జీవనం అందించాలని డిప్యూటీ ఎంపీడీవో శ్రీమతి ఏ.సుందరి తెలియజేయుట జరిగినది సదరు కార్యక్రమమునకు పంచాయతీ కార్యాదర్శి %వీ% సుగుణరాజు సర్పంచ్ పంచాయితీ సచివాలయ సిబ్బంది ప్రజలు సదరు కార్యక్రమంలో పాల్గొన్నారు. మరియు మండలంలో గల అన్ని గ్రామ పంచాయితిలలో ఈ రోజు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించట జరిగినది.

## అయ్యప్ప మాల ధారణతో ఆధ్యాత్మిక ఉన్నతి ఎ కొత్తపేట ఎమ్మెల్యే బండారు

**వాడపాలెం, అక్టోబర్ 18:( తెలుగు రాష్ట్రం )**





అయ్యప్ప మాల ధారణ ఆధ్యాత్మిక ఉన్నతికి తోడ్పడుతుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. వాడపాలెం అయ్యప్ప స్వామి ఆలయంలో శుక్రవారం రాత్రి జరిగిన పడిపూజ కార్యక్రమంలో ఆయన పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అయ్యప్ప మాల ధారణ భక్తుల జీవితంలో ఆధ్యాత్మిక మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. స్వామి అయ్యప్ప దీక్షలో గురు స్వామి దేవరపు బాలకృష్ణ 36వ సారి మాల ధారణ చేసిన సందర్భంగా ఎమ్మెల్యే సత్యానందరావు ఆయనను సత్కరించారు. అయ్యప్పను ధర్మశాస్త్రుడిగా పురాణాలు కీర్తించాయని, ఆయన అవతారం మానవుల్లోని అజ్ఞానం, అహంకారం వంటి చెడు గుణాలను తొలగించడానికి ప్రేరణగా నిలుస్తుందని తెలిపారు. అయ్యప్ప సకల దేవతల స్వరూపమని, శివ%-%కేశవుల సమ్మిళిత ప్రతిరూపమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అయ్యప్ప దీక్ష శారీరక, మానసిక ఆరోగ్యాలను మెరుగుపరచడంతో పాటు భక్తుల జీవన సాఫల్యానికి దోహదం చేస్తుందని చెప్పారు. వాడపాలెం ఆలయంలో మండలం రోజులపాటు దీక్ష చేపట్టిన స్వాములకు భిక్ష ఏర్పాటు చేయడం అభినందనీయమని, ఈ సేవా కార్యక్రమం నిర్వాహకులు ఆదర్శంగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో

## స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర సంకల్పంతో ముందుకు విద్యార్థులు!

### చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం.

### చింతపల్లి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయభారతి.







**చింతపల్లి, అక్టోబర్ 18 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి):**

స్వచ్ఛమైన, సుసంపన్నమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించాలంటూ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం. విజయభారతి. శనివారం కళాశాల ప్రాంగణంలో స్వచ్ఛ ఆంధ్ర%-%స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పరిశుభ్రతే దేవతత్వం. శుభ్రమైన పరిసరాలు మన ఆరోగ్యానికి మూలం. ప్రతీ విద్యార్థి తన చుట్టుపక్కల ప్రాంతం శుభ్రంగా ఉండేలా కృషి చేయాలి. పరిశుభ్ర ఆంధ్ర సాధనలో విద్యార్థుల పాత్ర అత్యంత ముఖ్యమైనదన్నారు. స్వచ్ఛంద స్వర్ణాంధ్ర కోఆర్డినేటర్ ఐ. రవీంద్ర నాయక్ మాట్లాడుతూ వాహన కాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రజా రవాణా వాహనాలను ఉపయోగించడమే కాకుండా, సైకిల్ వినియోగం, సహజ వనరుల పరిరక్షణ, పునరుత్పాదక శక్తుల వినియోగం పై దృష్టి పెట్టాలని విద్యార్థులకు సూచించారు. సోలార్ విద్యుత్ వినియోగంపై అవగాహన కల్పించి, భవిష్యత్తు తరాలకు శుభ్రమైన గాలి, నీరు అందించాలంటే ఇప్పుడే చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులు కళాశాల ప్రాంగణంలో మరియు పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. ప్లాస్టిక్ రహిత ప్రాంగణం, హరిత ఆంధ్ర లక్ష్యం, ఒక విద్యార్థి, ఒక మొక్క వంటి సంకల్పాలతో చెట్లు నాటారు. ఈ సందర్భంగా విద్యార్థులు పరిశుభ్ర ఆంధ్ర సాధనకు కట్టుబడి ఉంటామని ప్రమాణం చేశారు. కళాశాల అధ్యాపకులు డా. వి. రమణ, జి. జగదీశ్‌బాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు, అధ్యాపకులు, విద్యార్థినులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కళాశాల విద్యార్థులు స్వచ్ఛతే సేవ హరిత ఆంధ్ర%-%మన బాధ్యత స్వచ్ఛ ఆంధ్ర%-%స్వర్ణ భవిష్యత్తు అంటూ నినాదాలు చేస్తూ ప్రచార ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమం చివర్లో విద్యార్థులు కళాశాల ప్రాంగణంలోని చెట్లకు నీరు పోసి, పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉంటామని సంకల్పం చేశారు.

## చిర్ల... చిల్లర మాటలు మాట్లాడుతున్నారు

## టీడీపీ నేతలు మండిపాటు

**రావులపాలెం, అక్టోబర్ 18:( తెలుగు రాష్ట్రం )**




కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు గారిపై బురదజల్లడం చిర్లకు అలవాటుగా మారిందని టీడీపీ నేతలు విమర్శించారు. సూపర్ హిట్, సూపర్ సిక్స్ వంటి ప్రజా హిత పథకాలను జీర్ణించుకోలేక చిర్ల ఇలా ప్రవర్తిస్తున్నారని వారు ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రభుత్వ మద్యం దుకాణాల మాటున అక్రమ మద్యం వ్యాపారాలు జరిగినట్లు గుర్తుచేసిన వారు, నాసిరకం మద్యం విక్రయాల వల్ల పేదల కుటుంబాలు కుప్పకూలాయని తెలిపారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పారదర్శకంగా లాటరీ విధానంలో మద్యం షాపులు కేటాయించబడుతున్నాయని వివరించారు. కొత్తపేట నియోజకవర్గంలో వైసీపీ నాయకులే మద్యం వ్యాపారంలో ఉన్నారని ఆరోపించిన వారు, "గుర్రం మార్కు మద్యం, బండారు మద్యం అంటూ చిర్ల మాట్లాడడం అనవసరం. వారి మద్దతుదారులు ఎక్కడైనా షాపులు నడుపుతున్నట్లయితే వాటిని ఎక్సైజ్ అధికారులకు అందజేయండి" అని సూచించారు. వ్యక్తిగతంగా బురద జల్లడం తప్పు, ప్రజా సమస్యలపై మాట్లాడటం చిర్లకు రాదని నేతలు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నకిలీ మద్యం రుజువులు బయటపడుతుండటంతో వైసీపీ నేతలు భయంతో తడబాటుకు గురవుతున్నారని విమర్శించారు. ఆత్రేయపురం మండలంలో ప్రభుత్వ స్థలంలో మద్యం షాపు నిర్వహించడం నిబంధనలకు విరుద్ధమని, దాన్ని తొలగించాలని కోరడం ప్రజల హక్కు అని చెప్పారు. ఎదుటివారిపై బురదజల్లుతూ చిల్లర మాటలు మాట్లాడటం ద్వారా చిర్ల స్థాయి తగ్గుతుందని, పెరగదని నేతలు హెచ్చరించారు. ఈ ప్రకటనలో జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి గుత్తుల పట్టాభి రామారావు, జిల్లా కార్యదర్శి ముత్యాల బాబ్జి, రావులపాలెం మండల అధ్యక్షుడు కొప్పిశెట్టి ప్రసాద్, కొత్తపేట మండల అధ్యక్షుడు గనిశెట్టి వీరేష్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు కాసా విజయసాగర్, వాణిజ్య సెల్ ప్రధాన కార్యదర్శి నందం సూరిబాబు, రావులపాలెం టిడిపి అధ్యక్షుడు కొవ్వూరి అచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జనార్ధన స్వామి ఆలయ అభివృద్ధికి సహకారం.

### సెంట్రల్ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ కరుటూరి



**ఆలమూరు,అక్టోబర్ 18( తెలుగు రాష్ట్రం )**

నవ జనార్ధన ఆలయాల్లో ప్రముఖమైన ఆలమూరు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీజనార్ధన స్వామి వారిని వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం మాజీ చైర్మన్, గోదావరి సెంట్రల్ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ కరుటూరి నరసింహారావు, విశ్వేశ్వరి దంపతులు శనివారం దర్శించుకున్నారు. వారికి ఆలయ చైర్మన్ భైరిశెట్టి రాంబాబు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు ఖండవల్లి ప్రభాకరాచార్యులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కరుటూరి దంపతులకు ఆశీర్వచనాలను అందించారు. నారద మహర్షి చేత ప్రతిష్ఠతమై, వేల సంవత్సరాల చరిత్ర కలిగి, దినదినాభివృద్ధి చెందుతూ, భక్తులను విశేషంగా ఆకర్షిస్తున్న జనార్ధన స్వామి వారి ఆలయాన్ని దర్శించుకోవడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా కరుటూరి నరసింహారావు వ్యాఖ్యానించారు. అలాగే ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ వంటిపల్లి సతీష్, మాజీ ఏఎంసీ చైర్మన్ ఈదల నల్లబాబు, నెక్కంటి ప్రసాద్, బొబ్బ రామ సుబ్రహ్మణ్యం, చిన్నం సుబ్బలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలి

## ఎ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

**ఆత్రేయపురం అక్టోబర్ 18:( తెలుగు రాష్ట్రం )**






పర్యావరణ పరిరక్షణలో భాగంగా పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ తొలి ప్రాధాన్యం ఇవ్వాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. శనివారం లొల్ల గ్రామంలో జరిగిన స్వచ్ఛ ఆంధ్ర %-% స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోజువారి జీవనంలో సైకిల్ వాడకం వల్ల శారీరక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదం అవుతుందని చెప్పారు. అనంతరం సర్పంచ్ కాయల జగన్నాథంతో కలిసి గ్రామంలో సైకిల్ తొక్కుతూ ప్రజలకు స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. తరువాత గ్రామ పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడిన ఎమ్మెల్యే, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద అందుతున్న భోజన నాణ్యతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు భోజనం బాగుందని చెప్పడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే స్వయంగా చీపురు పట్టి పరిసరాలను శుభ్రం చేస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలిచారు. "ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతపై అవగాహన పెంచుకోవాలి. స్వచ్ఛతే ఆరోగ్యానికి మూలం" అని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా స్వచ్ఛ ఆంధ్ర అవార్డుకు ఎంపికైన ఆరు పంచాయతీలలో లొల్ల కూడా ఉండడం గర్వకారణమని తెలిపారు. "లొల్ల పంచాయతీ జాతీయ స్థాయిలో కూడా అవార్డు గెలిచి ప్రధాని చేతులమీదుగా సత్కారం పొందాలని మనసారా కోరుకుంటున్నాను," అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. "పల్లెలు స్వచ్ఛంగా ఉన్నప్పుడు నియోజకవర్గం స్వచ్ఛంగా ఉంటుందిబీ నియోజకవర్గం స్వచ్ఛంగా ఉంటే రాష్ట్రం, దేశం స్వచ్ఛంగా మారుతుంది," అని అన్నారు. తదనంతరం స్వచ్ఛ ప్రతిజ్ఞ నిర్వహించి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జీఎస్టీపై అవగాహన ర్యాలీ

**చింతలపూడి, అక్టోబర్ 18 (తెలుగురాష్ట్రం విలేకరి):**




పట్టణంలో శనివారం నూజివీడు మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ జమీర్, అన్నపూర్ణ ఆధ్వర్యంలో జీఎస్టీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల వాహనాలపై జీఎస్టీని తగ్గించిందని ఈ మార్పులపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు చింతలపూడిలో ఈ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి తెలుగుదేశం టౌన్ అధ్యక్షులు తాటి అప్పారావు, చిట్లూరి ధర్మరాజు, సొంగ ఏసు పాదం, కర్లపూడి రాజా రత్నం, నత్త రవి, శేషగిరి, జనసేన నాయకులు సీతాల గాంధీ, ఆకులు మధు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.ఆంజనేయ స్వామి గుడి వద్ద ప్రారంభమైన ర్యాలీ ఫైర్ స్టేషన్ సెంటర్ వరకు ఉత్సాహంగా కొనసాగింది. ప్రజల్లో జీఎస్టీ తగ్గింపులపై అవగాహన పెంపొందించడమే ఈ ర్యాలీ ముఖ్య ఉద్దేశ్యమని మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్లు పేర్కొన్నారు.

## తిరుమల తరహాలో వైభవంగా ముగిసిన వాడపల్లి బ్రహ్మోత్సవాలు

### భక్తులకు ఆధ్యాత్మికానందం అందించిన ఉత్సవాలు





**ఆత్రేయపురం, అక్టోబర్ 18 ( తెలుగు రాష్ట్రం ):**



కోనసీమ తిరుమలగా పేరుగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామివారి 13వ వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం పూర్ణాహుతి, చక్రస్నానం కార్యక్రమాలతో వైభవంగా ముగిశాయి. ఉత్సవాల సందర్భంగా వాడపల్లి ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఈ కార్యక్రమంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కుటుంబ సమేతంగా పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. యువనాయకులు బండారు సంజీవ్, సచిన్ లు సతీసమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "ఈసారి బ్రహ్మోత్సవాలు గత సంవత్సరాల కంటే మరింత భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరిగాయి. పుష్పాలంకరణ, విద్యుత్ దీపాలంకరణలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. తిరుమల తరహాలో నిర్వహించిన వాహనసేవలు భక్తులకు ఆధ్యాత్మికానందాన్ని అందించాయి," అని పేర్కొన్నారు. అలాగే, "వాడపల్లి అభివృద్ధి స్వామివారి సంకల్ప ఫలితమే. ఈ అభివృద్ధిలో భాగస్వామి కావడం నా అదృష్టంగా భావిస్తున్నాను. తిరుమల తరహాలో వాడపల్లి అభివృద్ధి చెందేందుకు కృషి కొనసాగుతోంది. మరికొన్ని సంవత్సరాల్లో వాడపల్లి మరింత ఆకర్షణీయమైన తీర్థక్షేత్రంగా అవతరిస్తుంది," అని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లను వాడపల్లికి ఆహ్వానించి స్వామివారి దర్శనం చేయించాలని కోరుతానని ఎమ్మెల్యే తెలిపారు. బ్రహ్మోత్సవాల విజయవంతమైన నిర్వహణలో అహర్నిశలు కృషి చేసిన దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధర్ రావు, ఆలయ అర్చకులు, సిబ్బందిని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అభినందించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సమగ్ర ఏర్పాట్లు చేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. "వాడపల్లి ఆలయం తిరుమల తరువాత భక్తుల ప్రాధాన్యత పొందుతోంది. భవిష్యత్తులో మరింత సౌకర్యాలు, మౌలిక వసతులు కల్పించేందుకు కట్టుబడి ఉన్నాం," అని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు స్పష్టం చేశారు.

## మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ వ్యాఖ్యలపై గౌడ్ సంఘ నాయకుల ఆగ్రహం

# బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్



**ఆత్రేయపురం, అక్టోబర్ 18 ( తెలుగు రాష్ట్రం ):**

డా. బీ.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం మెర్లపాలెం గ్రామంలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద శనివారం కొత్తపేట నియోజకవర్గ గౌడ్ నాయకులు సమావేశమై మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ చేసిన వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల ఒక న్యూస్ ఛానల్ సమక్షంలో గౌడ్ కుల వృత్తిని కించపరుస్తూ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఆయన వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. క్షమాపణ చెప్పకపోతే గ్రామ స్థాయి నుండి ఉద్యమాన్ని విస్తరించి తీవ్ర నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బీసీ వర్గాలపై దాడులు పెరిగాయని, ఉమ్మడి కృష్ణ జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ ఉప్పల హారికపై దాడి మరువక ముందే మాజీ మంత్రి జోగి రమేష్‌పై తప్పుడు కేసులు పెట్టడం దారుణమని నేతలు పేర్కొన్నారు. బీసీల రాజకీయ ఎదుగుదలను అడ్డుకోవాలనే ప్రయత్నం జరుగుతోందని వారు విమర్శించారు. “జోగి రమేష్ గారికి ధనబలం లేకపోయినా ప్రజాబలం ఉంది. ఆయన వెనుక మేమున్నాం,” అని గౌడ్ సంఘ నేతలు స్పష్టం చేశారు. కళ్ళు అమ్మడం మా కుల వృత్తి అయినప్పటికీ, అది అవమానకరమేమీ కాదని, కష్టపడి జీవించే వారి వృత్తిని తక్కువచేసే హక్కు ఎవరికీ లేదని అన్నారు. “కళ్ళు అమ్మడం మా వృత్తి, కానీ కబ్జాలు, దందాలు చేసి ఎదిగే మీలాంటి వాళ్లతో పోలిస్తే మేము గర్వించదగ్గ జీవితం గడుపుతున్నాం. మా కులాన్ని అవమానించిన వారికి ప్రజల తీర్పుతో తగిన బుద్ధి చెప్తాం,” అని నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. కుల వృత్తి ద్వారానే గౌడ్ కార్మికులు ప్రభుత్వానికి పన్నులు చెల్లిస్తూ దేశ ఆర్థిక వ్యవస్థలో భాగస్వాములవుతున్నారని గుర్తు చేశారు. “కళ్ళు అమ్మడం అనేది మహాశివుడు ప్రసాదించిన వరం,” అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మార్గాన గంగాధర్, జై గౌడ్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రంగారావ్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రామకృష్ణ గౌడ్, సుబ్రహ్మణ్యం గౌడ్, వెంకన్న గౌడ్, సూరయ్య గౌడ్, అంగర కిషోర్, మట్టా అనిల్ తదితర గౌడ్ సంఘ నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

## పునరుత్పాదక రంగానికి జీఎస్టీ తగ్గింపుతో

# సూపర్ గిఫ్ట్ ఇచ్చిన ప్రభుత్వం....

**సౌరశక్తి పరికరాలు, సౌర పంపులు మొదలైన వాటిపై భారీ తగ్గింపు....**

**కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు....**




**కొత్తపేట, అక్టోబర్ 19 (తెలుగురాష్ట్రం ప్రతినిధి )**

జీఎస్టీ 2.0లో భాగంగా పునరుత్పాదక రంగానికి ఎన్డీఏ ప్రభుత్వం సూపర్ గిఫ్ట్ ఇచ్చిందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. దీనితో సోలార్ ఎనర్జీని వినియోగించే రైతులు, గృహ వినియోగదారులు లాభపడనున్నారని తెలిపారు. గతంలో 5 హెచ్ పి సోలార్ పంపు ధర రూ.2.50లక్షలుగా ఉంటే జీఎస్టీ తగ్గింపు తర్వాత రూ.2.21లక్షలకే లభిస్తుందని దీనితో రైతులు 29 వేల రూపాయలు లబ్ధి పొందనున్నారని తెలిపారు. సోలార్ రూఫ్ టాప్ ప్యానెల్స్ పై గతంలో జీఎస్టీ 12 శాతంగా ఉండేదని ఇప్పుడు దానిని 5 శాతానికి తగ్గించడం వలన విద్యుత్ వినియోగదారులు తక్కువ ధరకే సోలార్ రూఫ్ టాప్ సిస్టం ని ఏర్పరచుకునే అవకాశం కలిగిందన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఇంటి పైకప్పుపై సోలార్ యూనిట్ ఏర్పాటు చేసుకొని విద్యుత్ బిల్లు భారాన్ని తగ్గించుకోవాలన్నారు. అలాగే పర్యావరణహితమైన విద్యుత్ వినియోగాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు.పునరుత్పాదక రంగంలో జీఎస్టీ తగ్గింపు లాభాలను ప్రజలకు తెలియజేసేలా విద్యుత్ అధికారులు,సిబ్బందిని వాడపాలెం ఎమ్మెల్యే కార్యాలయం వద్ద శనివారం ఆయన సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి చిట్టి రాజు,కొత్తపేట అసిస్టెంట్ ఇంజనీర్ రామకృష్ణ,రావులపాలెం అసిస్టెంట్ ఇంజనీర్ పి.నరేష్,ఆత్రేయపురం అసిస్టెంట్ ఇంజనీర్ టి.అశోక్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రకృతిని -పరి రక్షిద్దాం పరిసరాల

# పరిశుభ్రతను పాటిద్దాం

**సర్పంచ్ సయ్యపరాజు**

**అయినవిల్లి అక్టోబర్ 18 (తెలుగు రాష్ట్రం )**




ప్రకృతిని - పరి రక్షిద్దాం పరిసరాల పరిశుభ్రతను పాటిద్దాం,అని పోతుకుర్రు సర్పంచ్ సయ్యపరాజు సుబ్బలక్ష్మి పిలుపునిచ్చారు. పి.గన్నవరం నియోజకవర్గం అయినవిల్లి మండలం పోతుకుర్రు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శనివారం పంచాయతీ సిబ్బంది మరియు దీవెన ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో స్వచ్ఛంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుబ్బలక్ష్మి మాట్లాడుతూ.. చెత్తను బుట్టలో వేసి శుభ్రతకు తోడ్పడాలన్నారు. ప్లాస్టిక్ నిర్మూలించి ప్రకృతిని పరి రక్షిద్దామన్నీ పిలుపునిచ్చారు. అనంతరం ఈ కార్యక్రమంలో భాగంలో గ్రామ ప్రజల చేత ప్రతిజ్ఞ చేశారు. పర్యావరణాన్ని కాపాడితే,అది ప్రజలను కాపాడుతుందన్నారు.కాలుష్యం పై పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని దీవెన ఫౌండేషన్ చైర్మన్ గుమ్మళ్ల శ్రీనివాస్ సాగర్ పేర్కొన్నారు. అనంతరం పంచాయతీ పరిధిలోని పలు గ్రామ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మద్దెల రామకృష్ణ, పి.వెంకన్న బాబు, సి హెచ్ త్రిమూర్తులు, సిహెచ్.సత్యనారాయణమూర్తి, పంచాయతీ సిబ్బంది,డ్వాక్రా యానిమెటర్స్, మరియు సభ్యులు ఉపాధి హామీ పథకం సిబ్బంది మరియు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## ఎక్స్ రే కొల్లూరి ఆకస్మిక మృతి సాహితీ సేవా

# రంగాలకు తీరని లోటు

## సాహితీ వేత్త నల్లా నరసింహమూర్తి

**అమలాపురం అక్టోబర్ 18 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**





ఎక్సరే కొల్లూరి సూర్యనారాయణమూర్తి సాహితీ సేవా రంగాలకు తీరని లోటని అమలాపురం లోని ప్రముఖ సాహితి వేత్త కవి రత్న ,నడక కవి నల్లా నరసింహమూర్తి మూర్తి అన్నారు. అమలాపురంలో డాబా గార్డెన్స్ శనివారం సాయంత్రం ఆకస్మికంగా మృతి చెందిన ఎక్సరే సాహిత్య పత్రిక సంపాదకుడు కొల్లూరి సూర్యనారాయణమూర్తి సంతాప సభ శ్రీ శ్రీ కళావేదిక జిల్లా శాఖ, కోనసీమ రచయితల సంఘం , నడిపూడి వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగింది. సంతాప సభలో నల్లా నరసింహమూర్తి మాట్లాడుతూ 1972లో సమతా రచన సంఘం స్థాపించడంలో కీలకపాత్ర వహించిన ప్రముఖ సాహితీవేత్త లలో ఎక్సరే కొల్లూరి ఒకరిని ఆయన అన్నారు. కొల్లూరితో ఆనాటి తన అనుబంధాన్ని వివరించారు. మంచి మిత్రున్ని కోల్పోయనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 1980లో మినీ కవితా ఉద్యమానికి నిరంతర కృషి చేశారని, అమలాపురంలో సేయిట్ జాన్ హైస్కూల్లో మినీ కవితా సదస్సును మహాకవి అద్దేపల్లి రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఘనత ఆయన దేనని నరసింహ మూర్తి అన్నారు ఏక్సరే పత్రిక ద్వారా తెలుగు కవిత్వానికి ఎంతో సేవ చేశారని ఆయన అన్నారు ఆధునిక తెలుగు కవుల హృదయాలలో . మూడు అక్షరాలు కొల్లూరి పేరు ఆయన కవితా అడుగుజాడలునిలిచి ఉంటుందని ఆయన అన్నారు వాకర్స్ ఉద్యమంలో తనదైన పాత్ర నిర్వహించారని విజయవాడలో ఏరియా టు ఏ.వి.పి.గా ఆయన సేవా రంగంలో,నడక ప్రచారంలో అంతర్జాతీయ వాకర్స్ సంస్థకు సేవలందిస్తున్నారని ఆయన అన్నారు. ఆయన మృతి వాకర్స్ ఉద్యమానికి ఆధునిక తెలుగు సాహిత్యానికి తీరని లోటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కోనసీమ రచయితల సంఘం అధ్యక్షులు బివివి సత్యనారాయణ మాట్లాడుతూ ఎక్సరేపత్రిక సంపాదకుడిగా ఎందరో కవులకు రచయితలకు ప్రతి సంవత్సరం ఎక్సరే సంస్థ మరియు పత్రిక పేరిట అవార్డులు ప్రకటించి వారికి ప్రోత్సహించారని అన్నారు. సమావేశంలో కొల్లూరి ఆత్మశాంతికి రెండు నిమిషాలు మౌనం పాటించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. సంతాపం ప్రకటించిన వారిలో ముమ్మిడివరం మదర్ తెరిసా మహిళా వాకర్స్ హెల్త్ క్లబ్ అధ్యక్షురాలు మెండి కమల, కదలి సత్యనారాయణ, పసలపూడి సతీష్ పోలిశెట్టి అనంతలక్ష్మి దేవి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# వాహనాలు పొగ... మానవాళికి సెగ..

## -డిగ్రీ కళాశాలలో స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమం



**చింతలపూడి, అక్టోబర్ 18 (తెలుగురాష్ట్రం విలేకరి):**

వాహనాలు పొగ – మానవాళికి సెగ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వచ్ఛాంధ్ర%-%స్వర్ణాంధ్ర కమిటీ ఆధ్వర్యంలో ప్రతి నెలా మూడో శనివారం ఈసారి “ స్వచ్ఛ వాయువు” థీమ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో అధ్యాపకులు విద్యార్థులు మోటార్ వెహికల్ ఉపయోగించకుండా కళాశాల ప్రాంగణంలో నడక సాగించి ఫ్రీ మోటార్ వెహికల్ డేను పాటించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.పి.శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీ వంటి పట్టణాల్లో ఇప్పటికే వాయు కాలుష్యంతో ప్రజలు అనారోగ్య భారిన పడుతున్నారని, పునరుద్ధించబడే శక్తి వనరులను వాడకపోతే ఈ వాహనాల పొగ %-% మానవాళికి సెగ తగిలి వారి జీవితాలను కబళిస్తుందని అన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ యన్.జె.కె. నరేంద్ర కుమార్, కమిటీ కోఆర్డినేటర్లు డా.ఎ.వి.ఆర్ మరియు లెఫ్టినెంట్ జి.జై. మౌనిక, ఐక్యూఏసి కో ఆర్డినేటర్ డా. సయ్యద్ మీర్ ఆసిమ్, వివిధ విభాగధిపతులు, అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రజల ప్రాణాలను కాపాడే

# గ్రామీణ వైద్యులే నిజమైన ప్రజా వైద్యులు

**తాడేపల్లిగూడెం, అక్టోబర్ 18 (తెలుగురాష్ట్రం విలేకరి):**



గ్రామీణ ప్రజానీకానికి అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక వైద్య సేవలు అందించటంతో పాటు ప్రజల ప్రాణాలను కాపాడే గ్రామీణ వైద్యులే నిజమైన ప్రజా వైద్యులని పలువురు వక్తలు సూచించారు. ఆంధ్రప్రదేశ్ పీఎంపీ, ఆర్ఎంపీల జాయింట్ యాక్షన్ కమిటీ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ఆత్మీయ సమావేశాన్ని తాడేపల్లిగూడెం మండలం పెదతాడేపల్లిలోని ఇంకూలు కన్వెన్షన్ హాల్ లో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఫెడరేషన్ గౌరవ అధ్యక్షులు కేజీ గోవింద్ రెడ్డి అధ్యక్షత వహించారు. ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభించారు. ధన్వంతరి జయంతిని పురస్కరించుకుని ధన్వంతరి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. .ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి మాట్లాడుతూ పీఎంపీ, ఆర్ఎంపీల సేవలు లేని గ్రామాలను ఊహించలేమని, ప్రజల ఆరోగ్య సంరక్షణకు ఎల్లప్పుడూ కృషి చేసేది గ్రామీణ వైద్యులేనని ఓవరించారు. ఏలూరు ఎమ్మెల్యే బండేటి రాధాకృష్ణ మాట్లాడుతూ పీఎంపీ, ఆర్ఎంపీలు ప్రభుత్వానికి సంబంధించిన ఆరోగ్య కార్యక్రమాలలో పాల్గొని వాటిపై ప్రజలను చైతన్య వంతులను చేయాలని సూచించారు. గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ గ్రామీణ వైద్యులు పేదలపాలిట దైవాలని, అతి తక్కువ ఖర్చుతో ఎల్లప్పుడూ ప్రాథమిక వైద్య సేవలందించే పీఎంపీ, ఆర్ఎంపీల సేవలు అభినందనీయమని ప్రశంసించారు. కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామీణ వైద్యుల ఆత్మీయ సమావేశానికి విచ్చేసినందుకు, ఇంతమంది గ్రామీణ వైద్యులను ఒకే వేధికపై చూడడం చాలా సంతోషంగా ఉందన్నారు. పీఎంపీ, ఆర్ఎంపీలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆరోగ్య శాఖ మంత్రితోపాటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తానని వివరించారు. మాజీ ఎమ్మెల్సీ, ఆంధ్రప్రదేశ్ పీఎంపీ, ఆర్ఎంపి జాయింట్ యాక్షన్ కమిటీ గౌరవ అధ్యక్షులు టీడీ జనార్ధన్ మాట్లాడుతూ పీఎంపీలకు సమాజంలో ప్రత్యేక గౌరవం, ప్రతిష్ఠ ఉందన్నారు. ప్రజలతో మమేకమై మేలైన వైద్య సేవలందించాలంటే ప్రతి గ్రామీణ వైద్యుడు అధునాతన వైద్య విధానాలపై అవగాహనను పెంచుకోవాలని చెప్పారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కృషి చేస్తూ సమాజంలో మంచి పేరు వచ్చేలా వైద్య సేవలు అందించాలన్నారు. బేసిక్ లైఫ్ సపోర్ట్ లపై పీఎంపీలు, ఆర్ఎంపీలు ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో జేఏసి గౌరవ సలహాదారు లంకదాసరి ప్రసాదరావు, ఏలూరు పార్లమెంట్ టీడీపీ యువనాయకులు పుప్పాల హరీష్, జేఏసీ నాయకులు వీబీటి రాజు, రాజా సిద్దార్ధ, జి. ప్రసాద్, ఎమ్ఎన్ రాజు, కె. గణపతిరావు, తోరాటి ప్రభాకరరావు, సీఎస్ కుమార్, ఎన్. జయసూర్య, బళ్ళా శ్రీనివాసరావు, ఉమ్మడి జిల్లా కన్వీనర్, కోకన్వీనర్లు ఏఆర్కే పరమేశ్వరులు, ఎమ్. జయరామ్, ఆనందం సుబ్బారావు, ఎస్కే సుభాన్, ఎల్ఎస్వీ నాగేశ్వరరావు,కే ముక్తేశ్వరరావు, ఆర్. సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ

# వై సి పి కోటి సంతకాల సేకరణ...



**అమలాపురం అక్టోబర్ (తెలుగురాష్ట్రం ప్రతినిధి ):**

అమలాపురం నియోజకవర్గం, టౌన్,13,14,15,16,వార్డులు మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని అమలాపురం నియోజకవర్గ కోఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ గారి ఆధ్వర్యంలో “రచ్చబండ” కార్యక్రమం రూపంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో పాల్గొన్న %మీాజ% బొమ్మి ఇశ్రాయేల్ గారు,%మీాజ% కుడుపూడి సూర్యనారాయణరావు గారు,రాష్ట్ర కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాసరావు గారు,పట్టణ అధ్యక్షులు సంసాని నాని గారు,మున్సిపల్ చైర్మన్ రెడ్డి సత్యనగేంద్రమణి గారు,మట్టపర్తి నాగేంద్ర గారు,ఉండ్రు బాబ్జీ గారు,కుడుపూడి భారత్ భూషణ్ గారు,ఉండ్రు వెంకటేష్ గారు,జిన్నూరి బాబీ గారు,షేక్ ఖాదర్ గారు,వాసర్ల వెంకన్న గారు,దూడల ఫణి గారు,కల్వకోలను ఉమా గారు,నాగవరపు వెంకటేశ్వరావు గారు,వాసర్ల లక్మి పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ అనురాధ పుట్టినరోజు వేడుకలు..



**అల్లవరం, అక్టోబర్ 19 ( తెలుగురాష్ట్రం ప్రతినిధి )**

అల్లవరం మండలం మొగళ్ళమురు ఆమె నివాసంలో అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యురాలు, వైయస్ఆర్ సీపీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ శ్రీమతి చింతా అనురాధ గారికి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ముమ్మిడివరం మండపేట పరిశీలకులు చెల్లుబోయిన శ్రీను గారు, సంసాని నాని గారు, మట్టపర్తి నాగేంద్ర గారు, చిట్టూరి పెదబాబు గారు, వాసర్ల సుబ్బారావు గారు,సాధనాల శ్రీను గారు, ఇళ్ళ శేషారావు గారు, కేత భానుతేజ గారులి , లిదొంగ చిన్న గారు, కల్వకొలను ఉమా గారు, మునిని రాఘవేంద్ర గారు, తదితరులు పాల్గొన్నారు.

## బాణాసంచా విక్రయాలకు

# అనుమతులు తప్పనిసరి

**-సీఐ కన్నపరాజు**

**ఎటపాక, అక్టోబర్18 (తెలుగురాష్ట్రం విలేఖరి):**



జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, చింతూరు ఏఎస్పీ పంకాజ్ కుమార్ మీనా ఆదేశాల మేరకు ఎటపాక సర్కిల్ పరిధిలోని కూనవరం, విఆర్.పురం, ఎటపాక మండలాలలో బాణా సంచా విక్రయాలకు ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. కన్నపరాజు తెలిపారు. ప్రజల భద్రత దృష్టిలో ఉంచుకుని దీపావళిని ప్రజలందరూ సురక్షితంగా సంతోషంగా జరుపుకోవాలన్నారు. ఆయా మండలాల పరిధిలోని ఆయా గ్రామాల్లో తాత్కాలిక షాపులు ఏర్పాటు చేసుకునే యజమానులు సంబంధిత పోలీస్ స్టేషన్ పరిధిలో అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. బాణాసంచా దుకాణాల వద్ద ఎలాంటి ప్రమాదం జరగకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనుమతులు లేకుండా విక్రయించినా, రవాణా చేసినా, నిల్వ ఉంచినా వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. బాణాసంచా దుకాణాల వల్ల ప్రజలకు ఇబ్బంది ఉంటే స్థానిక పోలీస్ శాఖను సంప్రదించాలన్నారు.

# వైకాపా రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర్లు (బుజ్జి)కు మాతృవియోగం

**ఎటపాక, అక్టోబర్ 18 (తెలుగురాష్ట్రం విలేఖరి)**



అల్లూరి జిల్లా వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి కురినాల వెంకటేశ్వర్లు (బుజ్జి) తల్లి కురినాల ముత్తమ్మ మృతి చెందారు. ఆమె భౌతికకాయాన్ని మండల వైఎస్ఆర్సిపి నాయకులు సందర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు ఆకుల వెంకట రామారావు, గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు, దామెర్ల రేవతి, గుడిమల్ల నాగలక్ష్మి, వైస్ ప్రెసిడెంట్ తోట శశి కుమార్, కాకాని సురేష్, ముత్తిబోయిన రాము, ఆకుల దయాకర్, కోడూరు నవీన్, చల్లా మనీ కాటిబోయిన నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ



**ఎటపాక, అక్టోబర్ 18 (తెలుగురాష్ట్రం విలేఖరి):**

లక్ష్మీపురం పంచాయతీ బూరుగువాయి తండా గ్రామంలో జాటోత్ సురేష్ ప్రమాదవశాత్తు ప్రాణాపాయ స్థితిలో ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్నాడు. ఆర్థికంగా మా కుటుంబాన్ని ఆదుకోవాలని లక్ష్మీపురం తెలుగుదేశం పార్టీ పంచాయతీ కమిటీని కోరగా కణితి మధు ఎమ్మెల్యే మిరియాల శిరీష భాస్కర్ కు దృష్టికి తీసుకు వెళ్లగా స్పందించి ఆ బాధితునికి 55,787 రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీపురం తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు ఉండేటి రమేష్, కణితి మధు, ఉండేటి వెంకన్న, తేజావత్ బిక్షం, బోడ సీత, గుగులోత్ రాము, బోడ లింగయ్య, బాదావత్ స్వామి, గుగులోత్ శీను తదితరులు పాల్గొన్నారు.

ఉభయ గోదావరి
https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక

## సుధా బాబురావుకి ఎంపీ పరామర్శ



**కాట్రేనికోన, అక్టోబర్ 18 (తెలుగురాష్ట్రం విలేఖరి):** అనారోగ్యంతో చికిత్స తీసుకుని విశ్రాంతి తీసుకుంటున్న చెయ్యరు సొసైటీ మాజీ చైర్మన్ సుధా బాబురావును అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ శనివారం చెయ్యేరులో%అ%ఆయన స్వగృహంలో పరామర్శించారు. ఈ సందర్భంగ బాబురావు ఆరోగ్య పరిస్థితి నీ అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట సర్పంచి చెల్లి సురేష్, నడింపల్లి సుబ్బరాజు, త్సవటపల్లి నారాయణ స్వామి, సలాది నానాజీ, సుధా రాఘవేంద్ర, సుధా సతీష్, సుధా సత్తిబాబు, సుధా దొరబాబు, ఉంగరాల బుజ్జి, పెయ్యిల ముత్యలరావు, గాలిపల్లి శ్రీను, కనకాల సతీష్, నంద్యాల బాలయోగి, కాయల బలరాం, సుధా రఘు, గాలిపల్లి శ్రీను, నంద్యాల చిన్న బాబీ, నంద్యాల బాలయోగి, కొంకి శ్రీను, ఎం. శ్రీనివాస వర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ కుటుంబానికి లంక గ్రామాల దళిత ఐక్య సంఘం ఆర్థిక సాయం




**ముమ్మిడివరం, అక్టోబర్ 18 (తెలుగురాష్ట్రం విలేఖరి):** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి. గన్నవరం నియోజకవర్గం అయినవిల్లి మండలం కొండకుదురు పంచాయితీ కొండుకుదురులంకలో జాతీయ ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్ గా పని చేస్తున్న పెట్టా నరేష్ అకాల మృత్యువాత పడిన కారణంగా లంక గ్రామాల దళిత అభివృద్ధి సంఘం ఆ కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ సంఘం తరపున 75 వేల రూపాయలు మృతుడి పెట్టా నరేష్ పిల్లల పేరునా ఫిక్స్ డ్ డిపాజిట్ చేయుటకు, మరో 25 వేల రూపాయలు(మొత్తం లక్ష రూపాయలు) కుటుంబ ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం చేశారు. ఈ సంఘంలోని ప్రతి ఒక్క సభ్యుడు తమకు తోచిన విధంగా 200 నుంచి పదివేల వరకు ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా లంక గ్రామాల దళిత అభివృద్ధి సంఘం (కమిని పంచాయతీ, లంకాప్ ఠాణేలంక పంచాయతీ, కొండుకుదురు పంచాయితీ, పొట్టిలంక పంచాయతీ ప్రజలు) ప్రధాన అధ్యక్షులు గుర్రాల రాంబాబు మాట్లాడుతూ ఇంకా ఇటువంటి సహాయ కార్యక్రమాలు సంఘం తరపున కార్యవర్గ సభ్యుల సహకారంతో చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లంక గ్రామాల దళిత అభివృద్ధి సంఘం ఉపాధ్యక్షులు నల్ల రాంజీ అరుణ్ కుమార్, పోతుల హేమ సుందర నారాయణరావు, జనరల్ సెక్రెటరీ నక్కా శ్రీనివాసు, సెక్రటరీలు గుత్తాల వరప్రసాద్, కర్రీ రాంబాబు, ప్రధాన కార్యదర్శిలు, కార్యదర్శులు గ్రూపు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

### -ప్రతి నెల మూడవ శనివారం ఆరోగ్య కేంద్రంలో పరిశుభ్రత



**వి.ఆర్.పురం, అక్టోబర్ 18 (తెలుగురాష్ట్రం విలేఖరి):** కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన "స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం శనివారం రేఖపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ స్వర్ణలత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పిహెచ్‌సి సిబ్బంది, ఫీల్డ్ స్టాఫ్ కలిసి ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో బాదం మొక్కలు నాటారు. అలాగే పరిసరాల పరిశుభ్రత కోసం గడ్డి,చెత్త తొలగించడం, కాలుష్య నివారణ చర్యలు చేపట్టారు. దీపావళి సందర్భంగా ఏర్పడే వాయు మరియు శబ్ద కాలుష్యంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు మానవహారం ఏర్పాటు చేసి ప్రార్థన కార్యక్రమం నిర్వహించారు. ఈ స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ప్రతి నెల మూడవ శనివారం ఆరోగ్య కేంద్రంలో నిర్వహించనున్నట్లు వైద్యాధికారులు తెలిపారు. కార్యక్రమంలో నర్సులు భద్రకాళి, హెల్త్ వర్కర్ సీత, స్టాఫ్ శ్రీనివాస్, రతయ్య, సతీష్, మీన, శాంతి, భాగ్య, వినీత, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యాన్ని నెరవేర్చాలి



**నాయుడుపేట, అక్టోబర్ 18 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యం నెరవేరేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా, నాయుడుపేట ఎంపీడీఓ కె.సురేష్ బాబు అన్నారు. స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛందర కార్యక్రమంలో భాగంగా శనివారం నాయుడుపేట పట్టణంలో మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా, ఎంపీడీవో కె.సురేష్ బాబు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పట్టణంలోని ఏ ఎల్ సి ఎం హై స్కూల్ ఆటస్థల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. స్వచ్ఛమైన గాలి, మంచి వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పట్టణంలో పారిశుధ్యం మెరుగుపరిచేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ప్లాస్టిక్ వాడకాన్ని నివారించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, సచివాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం నిర్వాసితులకు శుభవార్త

### -మాజీ ఎమ్మెల్యే సీతంశెట్టి వెంకటేశ్వరరావు



**రంపచోడవరం, అక్టోబర్ 18 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు సహాయ పునరావాస ప్యాకేజీ అమలు కొరకు రాష్ట్ర ఆర్థిక శాఖ 1100 కోట్లు విడుదల చేసిందని మాజీ శాసనసభ్యులు శీతంశెట్టి వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్రం అడ్వాన్స్ గా ఇచ్చిన నిధులలో మిగిలి ఉన్న 1800 కోట్ల నుంచి ఈ మొత్తాన్ని ప్రాజెక్టు ప్రత్యేక ఖాతాకు జమ చేసిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పోలవరం నిర్వాసితుల సమస్యలపై పలు దఫాలుగా నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని, నారా లోకేష్ ని ఈ సందర్భంగా పలుసార్లు కలవడం జరిగిందని శీతంశెట్టి గుర్తు చేశారు. ప్రాజెక్టు తొలిదశలో 41.15 మీటర్ల కాంటూరు లోని నిర్వాసితులకు పరిహారం చెల్లించేందుకు ఇంచుమించుగా సరిపోతుందని జల వనరుల శాఖ చెబుతుంది. మరో 100 కోట్లు ఇస్తే పూర్తిగా నిధులు జమ చేయవచ్చునని అధికారులు అంటున్నారు.గత ఏడాది రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన కొత్తలో దాదాపు 1000 కోట్ల రూపాయలను సహాయ పునరావాసం కింద నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసిన సంగతి తెలిసిందే. తమ ఖాతాల్లోకి డబ్బులు పడిన సమాచారం బ్యాంకు నుంచి వచ్చిన మెసేజ్లు ద్వారా తెలుసుకుని వారు ఆనందంతో సంబరాలు చేసుకున్నారు. ఇప్పుడు విడుదల అయిన 1100 కోట్లను లబ్ధిదారుల ఖాతాల్లో ఒకేసారి ఆ డబ్బులు వేయడంతో పాటు నిర్వాసితులతో ఆనందం పంచుకుంటూ వారితో ఒక సభ నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,లోకేష్ పవన్,పవన్ కళ్యాణ్ మంత్రి నిమ్మల రామానాయుడు యోచిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక ముఖ్యమంత్రి చంద్రబాబు పదేపదే ఢిల్లీ వెళ్లి ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తో పలుదపాలు సమావేశం అయ్యారని ఈ సందర్భంగా శీతంశెట్టి గుర్తు చేశారు. పోలవరం ప్రాజెక్టును అనుకున్న టైం ప్రకారం ముందుగా పూర్తి చేయాలని దృఢ సంకల్పంతో ఉన్నారని తమ ఆర్థిక పరిస్థితులు దృశ్య ముందస్తుగా నిధులు ఇవ్వాలని సీఎం చంద్రబాబు అభ్యర్థించడం ప్రధాని మోదీ అందించడంతో కేంద్రం 12 వేల 157 కోట్లు మంజూరు చేయగా ఇప్పటికే 5052 కోట్లు విడుదల చేసిందని రంపచోడవరం మాజీ శాసనసభ్యులు మరోసారి గుర్తు చేశారు.

### పోలవరం గిరిజనేతర నిర్వాసితుల సమస్యలు

## పరిష్కరించాలని నిమ్మలకు వినతి

### పోలవరం సమస్యలపై సానుకూలంగా స్పందించిన నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల



**వి. ఆర్. పురం, అక్టోబర్ 18 (తెలుగురాష్ట్రం విలేకరి):** అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలోని రాజుపేట కాలనీ గ్రామ పోలవరం ముంపు నిర్వాసిత గిరిజనేతరులు శనివారం ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వారిని కలిసి పోలవరం ముంపు నిర్వాసిత సమస్యలను వివరిస్తూ వినతి పత్రాన్ని అందజేశారు. పోలవరం ప్రాజెక్ట్ వలన మా గ్రామాలలో సుమారుగా 1000 గిరిజనేతర పిడిఎఫ్ కుటుంబాలు ఉన్నాయని, వీరందరూ వ్యవసాయ ఆధారిత కూలీలు, మాకు గతంలో తాడువాయి గ్రామంలో స్థలాలు చూపించి ఉన్నారు, ఆ ప్రాంతంలో వ్యవసాయం అనుకూలంగా లేని కారణంగా మా యొక్క జీవన ఉపాధి కష్టతరంగా ఉంటుందని మాయందు దయవుంచి మేము కోరుకున్న చోట ఎన్టీఆర్ జిల్లా తిరువూరు మండలం ముష్టి కుంట గ్రామం కంభంపాడు, వామనకుంట, తూర్పుగోదావరి జిల్లాలోని గోకవరం పరిసర ప్రాంతాలలో స్థలాలను పరిశీలించి ఉన్నాము. అక్కడ మా యొక్క జీవన ఉపాధి మెరుగుపరచడానికి అనుకూలంగా ఉంటుందని తెలియపరిచారు. ఈ క్రింది సమస్యలు పరిష్కరించాలని ఆయనను కోరారు. పునరావాసం పోలవరం నిర్వాసితులు కోరుకున్న చోట ఇవ్వాలి. ప్రాథమిక నోటిఫికేషన్ ఇచ్చిన తేదీ పరిగణలోనికి తీసుకోకుండా పునరావాసం కల్పించే తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు నష్టపరిహారం ఇప్పించాలి. నిర్వాసితుల అర్హతను బట్టి ప్రతి కుటుంబానికి ఉద్యోగం ఇప్పించాలి. ప్రాథమిక నోటిఫికేషన్ తేదీ తర్వాత వివాహమైన ప్రతి మహిళకు అర్హత కల్పించాలి. ఈ సంవత్సరంలో నాలుగు ఐదు సార్లు వచ్చిన వరదలకు మూడు నాలుగు నెలలు ఎటువంటి ఉపాధి లేనందున ముంపు మండల ప్రజలకు తక్షణమే సహాయం ?3,000 జీవన బత్యం ప్రతి కుటుంబానికి 25 కేజీల బియ్యం ఇవ్వాలని వినతి పత్రం ద్వారా ఆయనను కోరాగా, సానుకూలంగా స్పందించి త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వడ్డానపు సత్యనారాయణ, రేవు సింహాచలం , పెట్ట పోసి వెంకటరమణ, వడ్డానపు రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సంభాషణ వ్యక్తిత్వాన్ని సమయ నిర్వహణ నైపుణ్యతలపై అవగాహన




**వి ఆర్ పురం, అక్టోబర్ 18 (తెలుగురాష్ట్రం విలేఖరి):** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో యజమాన్యం ఆహ్వానం మేరకు శనివారం కె.కిరణ్ కుమార్ హెచ్ ఆర్ ఇన్ఫోసిస్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో 9వ, 10వ తరగతుల విద్యార్థులకు సంభాషణా నైపుణ్యాల ద్వారా వ్యక్తిత్వాన్ని మెరుగుపరచుకోవడం, సమయ నిర్వహణ నైపుణ్యతలపై గురించి విద్యార్థులకు అర్థవంతమైన రీతిలో వివరించారు. వారు మాట్లాడుతూ పిల్లలు మంచి మార్కులు సాధించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని వారు చేయవలసిన కృషి గురించి చక్కగా వివరించారు. పదవ తరగతిలో ఉన్నతమైన మార్కులు సాధించిన పేద విద్యార్థులకు ఉన్నత చదువులకు ఆర్థికంగా సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు అజయ్ కుమార్, పాఠశాల సిబ్బంది, ఒకేషనల్ బోధన ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### మద్యం సేవించి వాహనాలు నడిపిన

## 26 మందికి జరిమానాలు



**నాయుడుపేట, అక్టోబర్ 18 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** నాయుడుపేట పట్టణంలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 26 మంది పై కేసుల నమోదు చేయడంతో నాయుడుపేట సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి జరిమానాలు విధించినట్లు నాయుడుపేట పట్టణ సిఐ బాబి తెలిపారు.ఒక్కొక్కరికి పదివేల రూపాయల చొప్పున 26 మందికి రెండు లక్షల అరవై వేల రూపాయల జరిమానా విధించారని తెలిపారు.మరోసారి మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాలతో పాటు జైలు శిక్ష పడుతుందని సిఐ బాబి అన్నారు.వాహన చోదకులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.

## మహిళకు ఆర్థిక సహాయం అందించిన మాజీ శాసనసభ్యులు తెల్లం



**పోలవరం, అక్టోబర్ 18 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి):** బుట్టాయిగూడెం మండలం రాజనగరం గ్రామానికి చెందిన మహిళకు ఆర్థిక సహాయం అందించిన పోలవరం మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జ్ తెల్లం బాలరాజు ఇటీవలే కాలంలో బుట్టయిగూడెం మండలం రాజానగరం పంచాయతీ లక్ష్మీపురం వద్ద ఉన్నటువంటి బ్రిడ్జి దగ్గర ఫ్రీ బస్సులో పరిమితికి మించి జనాలను ఎక్కుంచుకోవడం వలన పాత రాజానగరం గ్రామానికి చెందిన జయమ్మ అనే మహిళా ప్రమాదవాసాత్తు బస్సు గుమ్మం నుండి కిందపడిపోగా బస్సు వెనుక టైర్ ఆమె చేతిని ఎక్కి చెయ్యి పూర్తిగా డ్యామేజి అయ్యిన విషియం అందరికి తెలిసిన విషియమే, ఆమెను రాజమండ్రి హాస్పిటల్ కి తీసుకెళ్లగా 3,00,000 రూపాయలు ఖర్చు అయ్యిందని వారి కుటుంభ సభ్యులు పోలవరం మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజుని కలిశారు. ఆయన జరిగిన సంఘటనకు చలించిపోయి తనవంతుగా ఆ మహిళకు ఆర్థిక సహాయం అందించారు, పార్టీ కూడా అన్నివిధాలువ అండగా ఉంటుందని తెలిపారు. అధికారంలో ఉన్నా లేకపోయినా ఆపదలో బాలరాజు ఆదుకుంటారని పాత రాజానగరం మహిళలు బాలరాజు మంచితనాన్ని అభినందిస్తూ బాలరాజుకి ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా శాప్ డైరెక్టర్ జగదీశ్వరి పుట్టినరోజు వేడుకలు



**పోలవరం, అక్టోబర్ 18 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** చేగొండపల్లి గ్రామంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని ఆమెకు పూలబొకేతో శుభాకాంక్షలు తెలియజేసిన పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పలువురికి క్రీడా కిట్లను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ శాప్ డైరెక్టర్ జగదీశ్వరి క్రీడా రంగ అభివృద్ధికి కృషి చేస్తూ యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారని, గ్రామీణ ప్రాంతాల్లో క్రీడల ప్రోత్సాహానికి ఆమె చేస్తున్న కృషి ప్రశంసనీయమైందన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నతస్థాయిలో సేవలు అందించాలనే ఆకాంక్షతో ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, అధికారులు, క్రీడాకారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బంజారాల ఆధ్యాత్మిక మార్గదర్శి శ్రీ హాథిరామ్



**టీ. నరసాపురం, అక్టోబర్18 (తెలుగురాష్ట్రం విలేఖరి):** కృష్ణాపురం గ్రామంలోని సేవాలాల్ మహారాజ్ గుడి వద్ద బంజారా భజరంగీ భేరి సంఘం ఆధ్వర్యంలో బంజారాల ఆధ్యాత్మిక మార్గదర్శి శ్రీ హాథి రామ్ ఏడుకొండల పైన జీవ సమాధి అయిన త్యాగ దినాన్ని బర్సి ఉత్సవంగా జరపడం జరిగింది. ఈ సందర్భంగా సంఘ నాయకులు భూక్యా భిగనాధం, భద్రమ్మ దంపతులు భోగ్ భండారో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు జరభల చందా నాయక్ మాట్లాడుతూ కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరస్వామికి బాలాజీ అని నామకరణం చేయడమే కాకుండా అతనితో పాచికాలాట ఆడి దైవాన్నే ఓడించిన మహా భక్తుడు శ్రీ హాథిరామ్ అని అన్నారు. కమిటీ ప్రధాన కార్యదర్శి భూక్యా వేణుగోపాల్ మాట్లాడుతూ హాథి రామ్ చూపించిన ఆధ్యాత్మిక మార్గంలోనే అనాదిగా గోర్ బంజారాలు నడుస్తున్నారని, హాథిరామ్ మఠంలో గోర్ బంజారాల వారసత్వ హక్కులను తిరిగి కలిపించాలని, హాథి రామ్ మఠం పాలక మండలి నిర్వహణా బాధ్యతలు గోర్ బంజారాలకు అప్పచెప్పాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ సర్పంచ్ జరభల పూర్ణయ్య నాయక్, భూక్యా రాములు నాయక్, జరభల బాలాజీ, భూక్యా నాగరాజు, ధరవత్, దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ పురోహిత కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ 1,01,116 ఆర్థిక సాయం చేసిన ఎమ్మెల్యే బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం, అక్టోబర్ 18 (తెలుగురాష్ట్రం విలేకరి):** తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాసును తమ క్యాంపు కార్యాలయంలో శనివారం గాయత్రి బ్రాహ్మణ పురోహిత సంఘం సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా బ్రాహ్మణ పురోహిత కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని చేపట్టామని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కమ్యూనిటీ హాల్ నిర్మాణాని కి తన వంతు సాయంగా తన సొంత నిధులు రూ లక్ష వెయ్యి నూట పదహారులు ఆర్థిక సహాయం అందజేశారు . ఈ కార్యక్రమంలో మరల విశ్వనాథ్ శర్మ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బ్రాహ్మణ సంఘం కార్పొరేషన్ సభ్మి వీసు కృష్ణమోహన్, సోమాసి సూర్యనారాయణ శర్మ, ప్రయోగ కిషోర్ శర్మ, తదితరులు పాల్గొన్నారు

## తొలి వన్డేకి ముందే ఫ్యాన్స్‌కు బ్యాడ్ న్యూస్..

# విరాట్, రోహిత్ రీఎంట్రీ వాయిదా..?

**భారత్, ఆస్ట్రేలియా మధ్య వన్డే సిరీస్ అక్టోబర్ 19న ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌లో తొలి మ్యాచ్ పెర్త్‌లోని ఆప్టస్ స్టేడియంలో జరుగుతుంది. ఈ మ్యాచ్ భారత క్రికెట్‌కు ఒక ముఖ్యమైన క్షణం అవుతుంది. శుభ్‌మాన్ గిల్ తొలిసారి వన్డే కెప్టెన్‌గా జట్టుకు నాయకత్వం వహించనున్నాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ దాదాపు ఏడు నెలల తర్వాత టీమిండియా తరపున ఆడుతున్నారు. అయితే, ఈ మ్యాచ్‌కు ముందు, భారత క్రికెట్ అభిమానులకు కొన్ని బ్యాడ్ న్యూస్‌లు వచ్చాయి. అవేంటో ఇప్పుడు చూద్దాం..**




**అభిమానుల్లో టెన్షన్ పెంచిన వెదర్ రిపోర్ట్..**

భారత్ - ఆస్ట్రేలియా మ్యాచ్‌కు వర్షం ముప్పు పొంచి ఉంది. ఆదివారం పెర్త్‌లో వర్షం పడే అవకాశం 63 శాతం ఉందని అక్యూవెదర్ నివేదిక పేర్కొంది. స్థానిక కాలమానం ప్రకారం మ్యాచ్ ఉదయం 11:30 గంటలకు ప్రారంభం కానుంది. అంటే, భారత కాలమానం ప్రకారం ఉదయం 9 గంటలకు ప్రారంభం కానుంది. అయితే, మ్యాచ్ ప్రారంభ దశలో వర్షం పడే అవకాశం 50-60 శాతం ఉంది. ఇలాంటి సందర్భంలో, వర్షం మ్యాచ్‌పై ప్రభావం చూపవచ్చు. అది కూడా రద్దు అయితే, అభిమానులు రోహిత్, విరాట్ రీఎంట్రీ కోసం మరికొన్ని రోజులు వేచి ఉండాల్సి రావొచ్చు.

**9 ఏళ్ల తర్వాత..**

దాదాపు 4 సంవత్సరాల తర్వాత రోహిత్ శర్మ టీం ఇండియా తరపున ఆటగాడిగా ఆడుతున్నాడు. అతను 2021 లో విరాట్ కోహ్లీ స్థానంలో వన్డే కెప్టెన్‌గా నియమితుడయ్యాడు. దీనికి ముందు, విరాట్ ఈ బాధ్యతను చాలా కాలం నిర్వహించారు. తొమ్మిది సంవత్సరాలలో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఒకే కెప్టెన్సీలో ఆటగాళ్ళుగా కలిసి ఆడటం ఇదే మొదటిసారి. ఇది గతంలో 2016 లో ఎంఎస్ ధోని కెప్టెన్‌గా ఉన్నప్పుడు కనిపించింది .

మరోవైపు, టీం ఇండియా ఈ మైదానంలో తొలిసారి వన్డే మ్యాచ్ ఆడనుంది. మరోవైపు, ఆస్ట్రేలియా ఈ మైదానంలో మూడు మ్యాచ్‌లు ఆడి అన్నింటిలోనూ ఓడిపోయింది. ఇది టీం ఇండియాకు శుభవార్త. అయితే, ఆస్ట్రేలియాపై ఆస్ట్రేలియాపై భారత్ రికార్డు చాలా పేలవంగా ఉంది. టీం ఇండియా 54 మ్యాచ్‌ల్లో 14 మాత్రమే గెలిచి 38 ఓడిపోయింది.

## ఫిట్‌నెస్ లేదంటూ ఛీ కొట్టారు.. కట్‌చేస్తే..

# 7 వికెట్లతో చెలరేగిన టీమిండియా స్టార్ ప్లేయర్..

**భారత క్రికెట్ జట్టు స్టార్ ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమీ, అతని ఫిట్‌నెస్ వార్తల్లో నిలిచిన సంగతి తెలిసిందే. అతను గత ఏడు నెలలుగా టీం ఇండియా తరపున ఆడలేదు. అతని పేలవమైన ఫిట్‌నెస్ దీనికి కారణమని బీసీసీఐ పేర్కొంది. అయినప్పటికీ, షమీ తన ఫిట్‌నెస్‌ను కొనసాగిస్తున్నాడు. అదే సమయంలో, అతను 2025-26 రంజీ ట్రోఫీలో మొదటి రౌండ్‌లో బెంగాల్ తరపున ఆడాడు. తన డేంజరస్ బౌలింగ్‌తో అందరి దృష్టిని ఆకర్షించాడు.**




**7 వికెట్లు పడగొట్టిన మహ్మద్ షమీ..**

2025-26 రంజీ ట్రోఫీ తొలి రౌండ్‌లో, మహమ్మద్ షమీ ఉత్తరాఖండ్‌తో ఆడాడు. అతను రెండు ఇన్నింగ్స్‌లలోనూ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. మొదటి ఇన్నింగ్స్‌లో, షమీ 14.5 ఓవర్లు బౌలింగ్ చేసి 37 పరుగులకు 3 వికెట్లు తీసుకున్నాడు. విశేషమేమిటంటే, అతను ఈ మూడు వికెట్లను కేవలం నాలుగు బంతుల్లోనే తీసుకున్నాడు. అతను తన 15వ ఓవర్ రెండవ బంతికి తన మొదటి వికెట్‌ను పొందాడు. ఫిల్ దాని తర్వాత మూడవ, ఐదవ బంతుల్లో మరో వికెట్‌ను తీసుకున్నాడు.

ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్‌లో కూడా మహమ్మద్ షమీ విధ్వంసం సృష్టించాడు. అతను 24.4 ఓవర్లు బౌలింగ్ చేసి, 38 పరుగులు ఇచ్చి, నలుగురు బ్యాట్స్‌మెన్‌లను అవుట్ చేశాడు. అంటే మహమ్మద్ షమీ ఈ మ్యాచ్‌లో మొత్తం ఏడు వికెట్లు పడగొట్టాడు. దాదాపు 40 ఓవర్లు బౌలింగ్ చేయడం ద్వారా అతను తన ఫిట్‌నెస్‌ను కూడా పరీక్షించుకున్నాడు. ఈ ఫీట్ చాలా చర్చకు దారితీసింది. ఈ మ్యాచ్‌లో తన జట్టు తరపున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ కూడా అతను. రాబోయే మ్యాచ్‌లలో షమీ తన ఫిట్‌నెస్, ఫామ్‌ను కొనసాగిస్తే, అతను టీమ్ ఇండియాకు తిరిగి వస్తాడని భావిస్తున్నారు.

**ఫిట్‌నెస్‌పై వివాదం..**

ఇటీవల ఆస్ట్రేలియా పర్యటనకు జట్టును ప్రకటించిన తర్వాత, సెలెక్టర్ అజిత్ అగార్కర్ షమీ ఫిట్‌నెస్ గురించి తనకు ఎటువంటి సమాచారం లేదని చెప్పడం గమనార్హం. ఆ తర్వాత, ఉత్తరాఖండ్‌తో జరిగిన మ్యాచ్‌లో మైదానంలోకి దిగే ముందు షమీ, "ఫిట్‌నెస్ సమస్య అయితే, నేను బెంగాల్ తరపున ఆడకూడదు. నేను 2025 ఛాంపియన్స్ ట్రోఫీ, 2025 ఐపీఎల్, దులీప్ ట్రోఫీ ఆడాను. నేను మంచి టచ్‌లో ఉన్నాను. నేను నాలుగు రోజుల క్రికెట్ ఆడగలిగితే, నేను 50 ఓవర్ల క్రికెట్ కూడా ఆడగలను" అంటూ చెప్పుకొచ్చాడు.

అయితే, షమీ ప్రకటనతో అగార్కర్ విభేదించిన సంగతి తెలిసిందే. ఒక వార్తా ఛానల్ కార్యక్రమంలో మాట్లాడుతూ, "అతను భారతదేశానికి అద్భుతమైన ఆటగాడు, అతను ఏదైనా చెప్పి ఉంటే, మేం దాని గురించి చర్చిస్తాం. ఇంగ్లాండ్ పర్యటనకు ముందే, అతను ఫిట్‌గా ఉంటే, అతను అక్కడ ఉంటాడని అన్నాడు. అతను బాగా బౌలింగ్ చేస్తుంటే, అతన్ని జట్టులో ఎందుకు చేర్చుకోరు? కానీ గత ఆరు నుంచి ఎనిమిది నెలలు లేదా ఒక సంవత్సరం నుంచి అతను ఫిట్‌గా లేడని మేం గమనించాం. చివరిసారి అతన్ని ఆస్ట్రేలియాకు తీసుకెళ్లాలని కూడా అనుకున్నాం. కానీ అతను పూర్తిగా ఫిట్‌గా లేడు. అతను ఫిట్‌గా ఉన్నది, ఎవరికి తెలుసు, రాబోయే కొన్ని నెలల్లో పరిస్థితులు మారవచ్చు" అంటూ చెప్పుకొచ్చాడు.

# అఫ్గాన్‌పై పాక్ దాడి అనాగరికం..

# అనైతికం: రషీద్ ఖాన్

**అఫ్ఘానిస్థాన్‌పై పాకిస్థాన్ ఎయిర్‌ఫోర్స్ వైమానిక దాడికి పాల్పడింది. పాకిస్థాన్ సరిహద్దులో ఉండే అఫ్ఘాన్‌కు చెందిన పాక్టికా ప్రావిన్స్‌లో పౌరులపై ఎయిర్‌స్ట్రైక్స్‌తో విరుచుకుపడింది. రెండు రోజుల కిందటే పాక్ - అఫ్ఘాన్ దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగింది. ఇప్పుడీ చర్యలతో దానికి పాక్ తూట్లు పొడిచిందని అఫ్ఘాన్ ప్రభుత్వ ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడిలో పది మంది వరకూ ప్రాణాలు కోల్పోయినట్లు వార్తలు వస్తున్నాయి. అందులో ముగ్గురు దేశవాళీ క్రికెటర్లు ఉన్నారని అఫ్ఘాన్ క్రికెట్ బోర్డు ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో వచ్చే నెలలో పాక్ - శ్రీలంకతో ఆడబోయే ట్రై సిరీస్ నుంచి అఫ్ఘాన్ వైదొలిగింది. ఈ ఘటనపై ప్రపంచవ్యాప్తంగా పాక్‌పై విమర్శలు వస్తున్నాయి. అఫ్ఘాన్ జాతీయ జట్టు క్రికెటర్లూ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.**

**పాక్- అఫ్ఘాన్ ఘర్షణలు..**

**వాటిని ఆపడం నాకు చాలా తేలిక: ట్రంప్**

"అత్యంత విషాదకరమైన ఘటన. అనైతికం, అనాగరిక చర్య. పాకిస్థాన్ వైమానిక దాడిలో ప్రాణాలు కోల్పోయిన పౌరుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. విషాద ఘటనలో మహిళలు, పిల్లలు, క్రికెటర్లు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. జాతీయజట్టుకు ప్రాతినిధ్యం వహించాలని కలలు కంటోన్న యువ ప్లేయర్ల లక్ష్యం నెరవేరకుండానే జీవితం ముగిసింది. పౌరులపై దాడి చేయడం అత్యంత హేయమైన చర్య. మానవ హక్కులకు తీవ్ర విఘాతం కలిగించిన దాడిని ప్రతిఒక్కరూ ఖండించాలని కోరుతున్నా. పాకిస్థాన్‌తో తలపడబోయే ట్రై సిరీస్ నుంచి వైదొలుగుతున్నామని మా క్రికెట్ బోర్డు తీసుకున్న నిర్ణయం సరైందే. క్లిష్ట సమయాల్లో ప్రజలకు అండగా నిలుస్తాం. మాకు దేశ సమగ్రత అత్యంత ముఖ్యమైన అంశం" అని రషీద్ ఖాన్ పేర్కొన్నాడు.

"అమాయకులపై దాడి చేసి ప్రాణాలు తీయడం అత్యంత దారుణం. మా దేశవాళీ క్రికెటర్లు ప్రాణాలు కోల్పోయారు. ఇది క్షమించరాని నేరం" - ఫజల్‌హక్ ఫరూఖీ, అఫ్గాన్ పేసర్



"ఇది కేవలం పాక్టికా ప్రావిన్స్‌కు మాత్రమే విషాదకరం కాదు. యావత్తు అఫ్గాన్‌కు వర్తిస్తుంది. క్రికెట్ ఫ్యామిలీకి తీరనిలోటు. దేశం మొత్తానికి నష్టం" - మహ్మద్ నబీ, సీనియర్ ఆటగాడు

"పాక్టికా ప్రావిన్స్‌లోని అర్గున్ జిల్లాలో ఈ ఘటన జరిగినట్లు వార్తల్లో చూశాం. మా దేశానికి శత్రువు అయిన పాక్ వైమానిక దాడిలో క్రికెటర్లు మృతి చెందారని వినడం బాధాకరం. వీటన్నింటినీ ఆ దేవుడు చూస్తుంటాడు. తప్పకుండా శత్రువుకు శిక్ష విధిస్తాడు" - రహ్మానుల్లా గుర్బాజ్, అఫ్గాన్ క్రికెటర్

# బయట అనుకొనేవేవీ మా మధ్య ఉండవు

## రో-కోపై శుభ్‌మన్ గిల్



**భారత వన్డే చరిత్రలో కొత్త శకం మొదలైంది. నూతన సారథిగా శుభ్‌మన్ గిల్ మొదటి సిరీస్‌కు సిద్ధమయ్యాడు. ఇద్దరు సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీతో కూడిన టీమ్‌ను నడిపించనున్నాడు. ఆదివారం పెర్త్ వేదికగా తొలి వన్డే మ్యాచ్ జరగనుంది. ఈ క్రమంలో టీమ్‌ఇండియా కెప్టెన్ గిల్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడాడు. బయట వినిపించేవి మాటలు వేరు.. ఇక్కడ పరిస్థితులు భిన్నమైనవని తెలిపాడు. ఇంతకుముందు ఎలా నడిచేదో ఇప్పుడూ అలాగే కొనసాగుతుందని స్పష్టం చేశాడు. ఇది భారత జట్టు పరివర్తన దశగా పేర్కొన్నాడు.**

"రోహిత్, విరాట్ కు ఉన్నంత అనుభవం మాకెవరికీ లేదు. వారి అనుభవాల నుంచి మేం నేర్చుకోవడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటాం. పిచ్ ఎలా ఉందనేది మాట్లాడి తెలుసుకుంటా. క్లిష్ట పరిస్థితుల్లో ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలో అడుగుతా. నా స్థానంలో ఉంటే వారు ఎలా ఆలోచిస్తారో గమనిస్తూనే ఉంటా. సహచరుల అభిప్రాయాలను తెలుసుకోవడం నాకు ఇష్టం. నాకు అర్థమైనదానిని బట్టి తుది నిర్ణయాలు తీసుకుంటా. బయట అనుకొనే మాటలేవీ మా దగ్గర ఉండవు. విరాట్, రోహిత్‌తో నాకు మంచి అనుబంధం ఉంది. ఏ అనుమానం ఉన్నాసరే నిర్భయంగా అడిగేస్తా. వారి నుంచి సలహాలు తీసుకుంటా. నాకు చెప్పేందుకూ వారు చికాకు పడరు. ఆ అనుభవమే నాకు, జట్టుకు ఎంతో విలువైంది. వారి ఆటను చూస్తూ పెరిగిన నాకు నాయకత్వం వహించే అవకాశం రావడం అద్భుతంగా అనిపిస్తోంది. ఇప్పటికీ ఆటపట్ల వారికి ఉన్న అభిరుచి నాకు స్ఫూర్తి. ఇలాంటి దిగ్గజ క్రికెటర్లను నడిపించనుండటం గొప్ప గౌరవం. కష్టాల్లో ఉన్నప్పుడు ఎలాంటి బిడియం లేకుండా వారి సలహాలు తీసుకుంటా. కెప్టెన్సీ ఉండటం వల్లే మరింత మెరుగ్గా బ్యాటింగ్ చేయగలనని అనిపిస్తుంది" అని గిల్ తెలిపాడు.

**వారి వారసత్వాన్ని కొనసాగిస్తా..**

"వన్డే కెప్టెన్‌గా నాపై పెద్ద బాధ్యతలే ఉన్నాయి. ఎంఎస్ ధోనీ, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వారసత్వాన్ని కొనసాగించాలి. చాలా అనుభవాలను, పాఠాలను నేర్చుకోవాలి. జట్టును ఎలా ముందుకు తీసుకెళ్లాలనే దానిపై ఇప్పటికే రోహిత్, విరాట్‌తో చర్చించా. వారు భారత క్రికెట్‌లో అద్భుతమైన కల్చర్‌ను తీసుకొచ్చారు. తప్పకుండా వారి అనుభవాలు ఉపయోగపడతాయి" అని గిల్ వెల్లడించాడు.

# రో-కో పునరాగమన వేళ..

# పొంచి ఉన్న వరుణుడు !



**ఆస్ట్రేలియా, టీమ్‌ఇండియా పెర్త్ వేదికగా రేపు (అక్టోబర్ 19) మొదటి వన్డే మ్యాచ్‌లో తలపడనున్నాయి. దాదాపు ఏడు నెలల విరామం తర్వాత టీమ్‌ఇండియా దిగ్గజ క్రికెటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ పునరాగమనం చేయబోతున్నారు. ఈ అద్భుత క్షణం కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయితే ఫ్యాన్స్ ఆశలపై వరుణుడు నీళ్లు చల్లే అవకాశముంది! వర్షం వల్ల మ్యాచ్ మొత్తంగా రద్దయ్యే ప్రమాదం లేకపోయినప్పటికీ.. కాస్త ఆలస్యంగా ప్రారంభమయ్యే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది.**

**'మీరంతా నా బౌలింగ్ చూశారు కదా..':**

**అగార్కర్ 'ఫిట్‌నెస్' వ్యాఖ్యలపై షమీ**

ఆస్ట్రేలియా వాతావరణ శాఖ నివేదిక ప్రకారం 63 శాతం వర్షం కురిసే అవకాశమున్నట్లు సమాచారం. స్థానిక సమయం ప్రకారం ఉదయం 11:30 గంటలకు మ్యాచ్ ప్రారంభమవుతుంది. అదే సమయంలో జల్లులు పడే అవకాశముంది. దీంతో మ్యాచ్ ఆలస్యంగా ఆరంభమయ్యే ఛాన్స్ ఉంది. అయితే క్రికెట్ అభిమానులకు శుభవార్త ఏంటంటే.. ఇక ఆ తర్వాత ఏ మాత్రం వాన పడదట!

భారత వన్డే జట్టు: శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), అక్షర్ పటేల్, కేఎల్ రాహుల్, నితీశ్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్‌దీప్ యాదవ్, హర్షిత్ రాణా, సిరాజ్, అర్ష్‌దీప్, ప్రసిద్ధ్ కృష్ణ, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), యశస్వి జైస్వాల్.

# కె-ర్యాంప్" దీపావళి బ్లాక్ బస్టర్
## హీరో కిరణ్ అబ్బవరం




దీపావళి సక్సెస్ సెంటిమెంట్ ను రిపీట్ చేస్తూ యంగ్ హీరో కిరణ్ అబ్బవరం "కె-ర్యాంప్" తో బ్లాక్ బస్టర్ కొట్టాడు. ఈ రోజు థియేటర్స్ లోకి వచ్చిన ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులకు ఎంటర్ టైన్ మెంట్ అందిస్తూ ఘన విజయాన్ని దక్కించుకుంది. "కె-ర్యాంప్" మూవీ విజయవంతమైన నేపథ్యంలో చిత్ర యూనిట్ హైదరాబాద్ లో సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ - ఈ దీపావళికి నాకు మళ్లీ బ్లాక్ బస్టర్ ఇచ్చారు. ఊర్లు, టౌన్స్ నుంచి ఎలాంటి రెస్పాన్స్ వస్తుందా అని మార్నింగ్ నుంచి వెయిట్ చేస్తూ ఉన్నాం. మేము ఊహించినదానికంటే ఎక్కువ రెస్పాన్స్ వచ్చింది. ప్రెస్ షో చూసిన మీడియా మిత్రులు కాల్ చేసి మేము బాగా నవ్వుకున్నాం అని చెబుతున్నారు. మార్నింగ్ షో చూసిన మీడియా నుంచి ఇన్ని కాల్స్ రావడం ఇదే ఫస్ట్ టైమ్. ఫ్యామిలీ ఆడియెన్స్ సినిమాకు వెళ్తున్నారు. షో బై షో కలెక్షన్స్ పెరుగుతున్నాయి. స్క్రీన్స్ యాడ్ అవుతున్నాయి. ఇప్పుడున్న కాంపిటేషన్ లో ఇంతమంచి కలెక్షన్స్ రావడం మామూలు విషయం కాదు. పండక్కి మంచి ఎంటర్ టైన్ మెంట్ ఇవ్వాలి, చిన్న మెసేజ్ ఇవ్వాలి, ఒక వైబ్ మూవీలో ఉండాలని చేసిన ప్రయత్నమిది. సినిమా రిలీజ్ ముందు రోజు ప్రెస్ మీట్ పెట్టి కూడా ఇదే విషయాన్ని క్లియర్ గా చెప్పాం. "కె-ర్యాంప్" తో మంచి సక్సెస్ ఇచ్చిన అందరికీ థ్యాంక్స్. అన్నారు.

నిర్మాత రాజేశ్ దండ మాట్లాడుతూ - మా ""కె-ర్యాంప్" సినిమాను కేవలం నవ్వించడం కోసమే తీశామని మేము చెబుతూ వస్తున్నాం. ఇలాంటి సినిమాలో లాజిక్స్ వెతకకూడదు. మీడియా వాళ్లు మా సినిమాకు రేటింగ్స్ తక్కువగా ఇచ్చారు. అయితే నేనేం బాధపడటం లేదు. అది వాళ్ల వ్యక్తిగత అభిప్రాయం. కానీ కొందరు కావాలనే మా మూవీపై పక్షపాతం చూపిస్తున్నారు. ట్విట్టర్ రివ్యూస్ లో ఫుల్ రివ్యూ కు మధ్యలో గంటలు గంటలు గ్యాప్ ఇస్తారు. రేటింగ్ సాయంత్రం వరకు ఇస్తారు. కానీ మా సినిమాకు మాత్రం ఏం అన్నా పడతారు, చిన్న ప్రొడ్యూసర్ కదా అనుకున్నట్లు ఉన్నారు. కానీ ఈ దీపావళికి రిలీజైన మూవీస్ లో ఏ సినిమా కలెక్షన్స్ ఎలా ఉన్నాయో చూసి నిజాలు తెలుసుకోవాలి. హైదరాబాద్ లో చాలా థియేటర్స్ లో షోస్ ఫుల్ అవుతున్నాయి. అలాగే వైజాగ్, ఈస్ట్ లో మంచి కలెక్షన్స్ ఉన్నాయి. షో, షో కు కలెక్షన్స్ పెరుగుతున్నాయి. ఆ కలెక్షన్స్ అన్నీ నేనే చెప్పుకుంటే డప్పు కొట్టినట్లు ఉంటుంది. మా "కె-ర్యాంప్" సినిమాను ప్రేక్షకులు ఆదరిస్తున్నారు. మా టీమ్ అంత హ్యాపీగా ఉన్నాం. అన్నారు. డైరెక్టర్ జైన్స్ నాని మాట్లాడుతూ - హీరో హీరోయిన్స్ క్యారెక్టర్స్ ను హైలైట్ గా పెట్టుకుని మేము ఫెస్టివల్ కు ఎంజాయ్ చేసే మంచి ఫన్, ఎంటర్ టైన్ మెంట్ ఉన్న మూవీ చేశాం. ఇందాక మా ప్రొడ్యూసర్ అన్నట్లు రివ్యూస్ లో వచ్చిన విశ్లేషణ చూసి నేనూ బాధపడ్డాను. ఒక కొత్త దర్శకుడిగా నిరాశచెందా. శ్రీరాములు థియేటర్ లో సినిమా చూస్తుంటే ప్రేక్షకులు ఫస్టాఫ్ ను బాగా ఎంజాయ్ చేశారు. సెకండాఫ్ లో సెంటిమెంట్ కు కనెక్ట్ అవుతున్నారు. ఫోన్స్ పక్కనపెట్టి సినిమా చూస్తున్నారు. ప్రేక్షకుల దగ్గర నుంచి మా సినిమాకు వస్తున్న రెస్పాన్స్ కు రివ్యూస్ కు సంబంధం లేదు. మీడియా మిత్రులు కూడా చాలా మంది సినిమా చూస్తూ నవ్వుకున్నామని చెప్పారు. కిరణ్ గారు సినిమాను భుజాల మీద వేసుకుని మోశారు కాబట్టి ఈ రోజు ఇలాంటి మంచి రిజల్ట్ వచ్చింది. మీ అందరి సపోర్ట్ ఇలాగే ఉంటుందని కోరుకుంటున్నా. అన్నారు. హీరోయిన్ యుక్తి తరేజా మాట్లాడుతూ - మా మూవీపై ప్రేక్షకులు చూపిస్తున్న ఆదరణకు థ్యాంక్స్. నేను థియేటర్ కు వెళ్లి సినిమా చూశాను. మూవీ చూస్తున్న ఆడియెన్స్ ను చాలా మంచి రెస్పాన్స్ వస్తోంది. సోషల్ మీడియా ద్వారా నాకు కంగ్రాట్స్ చెబుతూ మెసేజ్ లు పంపుతున్నారు. ఇంతమంచి సక్సెస్ ఇచ్చి సపోర్ట్ చేస్తున్న అందరికీ థ్యాంక్స్. అన్నారు. నటుడు వీకే నరేష్ మాట్లాడుతూ - కె ర్యాంప్ మూవీకి మీరంతా సూపర్ హిట్ చేసినందుకు థ్యాంక్స్. ఇది కిరణ్ అబ్బవరం ర్యాంప్. నా క్యారెక్టర్ కు హిలేరియస్ రెస్పాన్స్ వస్తోంది. పక్కా ఫ్యామిలీ ఎంటర్ టైనర్ చిత్రమిది. మనం సొసైటీలో చూస్తున్న కొందరిని రిఫ్లెక్ట్ చేసేలా క్యారెక్టర్స్, డైలాగ్స్ ఉన్నాయి. ఇవన్నీ నవ్వించడం కోసం చేసిన ప్రయత్నమే. సామజవరగమన సినిమాను ఇదే ప్రొడక్షన్ లో చేశాను. ఇప్పుడు కె ర్యాంప్ మూవీలో నా క్యారెక్టర్ కు మంచి పేరు రావడం హ్యాపీగా ఉంది. దర్శకుడు జైన్స్ నాని కథ చెప్పినప్పుడే ఈ సినిమా హిట్ అని అన్నాను. అతను నెక్ట్స్ లెవెల్ డైరెక్టర్ అవుతాడని చెప్పాను. అన్నారు.



## నీలి చీరలో మృణాల్ అందాల మాయ

'సీతారామం' చిత్రంతో తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో 'సీత'గా సుస్థిర స్థానం సంపాదించుకుంది మృణాల్ ఠాగూర్. తొలి సినిమాతోనే అద్భుతమైన నటన, సంప్రదాయమైన అందంతో అందరినీ ఆకట్టుకుని, టాలీవుడ్?లో గోల్డెన్ లెగ్‌గా మారిపోయింది. అప్పటి నుంచి తెలుగులో వరుస అవకాశాలు అందుకుంటూ కెరీర్‌లో దూసుకుపోతోంది. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే ఈ బ్యూటీ, తాజాగా దీపావళి గ్లోతో మెరిసిపోతున్న ఫొటోలను షేర్ చేసింది. రాయల్ బ్లూ కలర్ శారీలో, దానికి మ్యాచింగ్‌గా డిజైనర్ బ్లౌజ్ ధరించి ఎంతో హుందాగా, అందంగా కనిపిస్తోంది. "దివాలీ గ్లామ్ మోడ్ యాక్టివేటెడ్" అనే క్యాప్షన్‌తో పండగ శోభను ముందే తీసుకొచ్చింది. ఆమె లుక్‌కి, స్టైల్‌కి ఫ్యాన్స్ ముగ్ధులవుతున్నారు. మృణాల్ ఠాగూర్ కెరీర్ హిందీలో మొదట టెలివిజన్ సీరియల్స్‌తో ప్రారంభమైంది. 'కుంకుమ్ భాగ్య' వంటి పాపులర్ సీరియల్స్‌తో హిందీ ప్రేక్షకులకు దగ్గరైంది. ఆ తర్వాత మరాఠీ, హిందీ సినిమాల్లో తన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది. అయితే, 'సీతారామం' ఆమె కెరీర్‌ను మరో స్థాయికి తీసుకెళ్లింది. ఆ తర్వాత వచ్చిన 'హాయ్ నాన్న'తో మరో క్లాసిక్ హిట్‌ను తన ఖాతాలో వేసుకుంది. హిందీలో 'పూజా మేరీ జాన్', 'సన్ ఆఫ్ సర్దార్ 2' వంటి చిత్రాలతో పాటు, టాలీవుడ్‌లోనూ క్రేజీ ప్రాజెక్టులలో నటిస్తోంది. విభిన్నమైన పాత్రలను ఎంచుకుంటూ నటిగా తనను తాను నిరూపించుకోవడానికి ప్రయత్నిస్తోంది. ఒకవైపు గ్లామరస్ పాత్రలతో, మరోవైపు నటనకు ప్రాధాన్యమున్న పాత్రలతో మృణాల్ ఠాగూర్ తనకంటూ ఓ ప్రత్యేకమైన ఇమేజ్‌ను క్రియేట్ చేసుకుంటోంది. ఆమె అందం, అభినయం, సినిమా సెలక్షన్ చూస్తుంటే ఇండస్ట్రీలో లాంగ్ ఇన్నింగ్స్ ఆడటం ఖాయమనిపిస్తోంది.

## నేడు జీ తెలుగులో 'కిష్కిందపురి'




బెల్లంకొండ సాయి శ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్ జోడీగా నటించిన చిత్రం 'కిష్కింణపురి'. సెప్టెంబర్ 12న విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మిశ్రమ స్పందన అందుకుంది. ఆదివారం సాయంత్రం 6 గంటలకు ప్రీరియర్ కానుందని జీ తెలుగు ప్రకటించింది. ఈ సినిమా ప్రస్తుతం జీ5లో స్ట్రీమింగ్ అవుతోంది. సాండీ మాస్టర్, హైపర్ ఆది, ప్రేమ, తనికెళ్లభరణి ఇతర నటీనటులు కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రానికి చేతన్ భరద్వాజ్ మ్యూజిక్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించారు. షైన్ స్క్రీన్ బ్యానర్‌పై సాహు గారపాటి ఈ సినిమాను నిర్మించారు. కౌశిక్ పెగళ్లపాటి దర్శకత్వం వహించారు.

## 23 నుంచి ఓటీటీలో 'ఓజీ'

కథానాయకుడు పవన్ కళ్యాణ్ నటించిన 'ఓజీ' సినిమా ఈనెల 23 నుంచి ఓటీటీలోకి రానుంది. కేవలం నెలరోజుల్లోనే 23 నుంచి 'నెట్‌ఫ్లిక్స్'లో స్ట్రీమింగ్ కానుంది. సుజీత్ దర్శకత్వం వహించిన చిత్రంలో ఇమ్రాన్ హష్మీ, ప్రకాష్‌రాజ్, శ్రియారెడ్డి, ప్రియాంక మోహన్ తదితరులు నటించారు. 'హరి హర వీరమల్లు' వంటి భారీ డిజాస్టర్ తర్వాత వచ్చిన 'ఓజీ' ఒక మోస్తరుగా ఆడింది. తెలుగుతో పాటు హిందీ, తమిళం, కన్నడ, మలయాళంలో కూడా ఈ సినిమా విడులయ్యింది.






# రేబీస్ టీకా తీసుకున్న రేణూ దేశాయ్...

**జంతు ప్రేమికులకు రేణు దేశాయ్ సందేశం**

**రేబీస్ వ్యాక్సిన్ వేయించుకుంటున్న వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్**

**ప్రజల్లో అవగాహన కల్పించడమే తన లక్ష్యమని వెల్లడి**

**సాధారణంగా ఇలాంటివి పంచుకోనని స్పష్టం చేసిన రేణు**

**జంతు ప్రేమికురాలిగా, వీధి కుక్కల సంక్షేమకర్తగా ఆమెకు గుర్తింపు**

నటి, నిర్మాత రేణు దేశాయ్ జంతు సంరక్షణ పట్ల తన నిబద్ధతను మరోసారి చాటుకున్నారు. జంతు ప్రేమికురాలిగా, ముఖ్యంగా వీధి కుక్కల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడే ఆమె, తాజాగా రేబిస్ నివారణకు టీకా వేయించుకున్నారు. ఈ ప్రక్రియను వీడియో తీసి తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకున్నారు. ప్రజల్లో రేబిస్ వ్యాధిపై అవగాహన కల్పించాలనే సదుద్దేశంతోనే ఈ వీడియోను పోస్ట్ చేసినట్లు ఆమె స్పష్టం చేశారు. సాధారణంగా తన ఆరోగ్య విషయాలను, ముఖ్యంగా టీకాలు తీసుకునే సందర్భాలను సోషల్ మీడియాలో పంచుకోవడం తనకు అలవాటు లేదని రేణు దేశాయ్ పేర్కొన్నారు. అయితే, రేబిస్ వంటి ప్రమాదకరమైన వ్యాధి గురించి ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత ఉందని భావించి ఈసారి అందుకు భిన్నంగా వ్యవహరించినట్లు తెలిపారు. జంతువులతో, ముఖ్యంగా వీధి కుక్కలతో సన్నిహితంగా ఉండేవారు తీసుకోవాల్సిన జాగ్రత్తలను గుర్తుచేయడమే తన ప్రధాన ఉద్దేశమని ఆమె వివరించారు. జంతువుల పట్ల ప్రేమను చూపించడంతో పాటు, మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యమని చెప్పేందుకే ఈ వీడియోను ఒక మాధ్యమంగా వాడుకున్నట్లు ఆమె వెల్లడించారు. రేణు దేశాయ్ చేసిన ఈ ప్రయత్నాన్ని పలువురు నెటిజన్లు, జంతు ప్రేమికులు ప్రశంసిస్తున్నారు. ఆమె పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# నా శరీరానికి.. 119 కుట్లు పడ్డాయి...

## షాకింగ్ నిజం చెప్పిన హీరో విశాల్!



యాక్షన్ హీరోగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటుడు విశాల్, తన ఆరోగ్యం గురించి ఒక షాకింగ్ నిజాన్ని బయటపెట్టారు. సినిమాల్లో డూప్ సహాయం లేకుండా స్వయంగా స్టంట్లు చేసే ఆయన, ఈ క్రమంలో తన శరీరానికి ఏకంగా 119 కుట్లు పడ్డాయని వెల్లడించారు. ఈ విషయం తెలిసి ఆయన అభిమానులు ఆశ్చర్యపోతున్నారు. వివరాల్లోకి వెళితే... విశాల్ త్వరలో 'యువర్స్ ఫ్రాంక్లీ విశాల్' పేరుతో ఒక పాడ్‌కాస్ట్ ప్రారంభించబోతున్నారు. దీనికి సంబంధించిన ప్రోమోను ఇటీవల విడుదల చేశారు. ఈ ప్రోమోలో ఆయన మాట్లాడుతూ... "ఇప్పటి వరకు నేను సినిమాల్లో డూప్‌ను చూడలేదు. నా శరీరంలో నూట పంతొమ్మిది కుట్లు ఉన్నాయి" అని తెలిపారు. సినిమాల పట్ల, ముఖ్యంగా యాక్షన్ సన్నివేశాల పట్ల ఆయనకున్న అంకితభావానికి ఈ మాటలే నిదర్శనమని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇదిలా ఉండగా, విశాల్ ఇటీవలే చిత్ర పరిశ్రమలో 21 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణాన్ని పూర్తి చేసుకున్నారు. 2004 సెప్టెంబర్ 10న విడుదలైన 'చెల్లమే' చిత్రంతో ఆయన నటుడిగా అడుగుపెట్టారు. ఈ సందర్భంగా ఆయన తన అభిమానులకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలుపుతూ ఒక ప్రకటన విడుదల చేశారు. తన ఎదుగుదలకు కారణమైన తల్లిదండ్రులు, గురువు యాక్షన్ కింగ్ అర్జున్, దర్శకులు, నిర్మాతలు, సాంకేతిక నిపుణులు, మీడియా మిత్రులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అభిమానుల ప్రేమ, ప్రోత్సాహమే తనను నడిపిస్తున్న బలమని విశాల్ పేర్కొన్నారు. వ్యక్తిగత జీవితానికి సంబంధించి, విశాల్ త్వరలోనే నటి సాయి ధన్షికను వివాహం చేసుకోబోతున్నారు. వృత్తిపరంగా, వ్యక్తిగతంగా కొత్త ప్రయాణాలు ప్రారంభిస్తున్న విశాల్, తన పాడ్‌కాస్ట్ ద్వారా మరెన్నో ఆసక్తికర విషయాలు పంచుకుంటారని అభిమానులు ఎదురుచూస్తున్నారు.

TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339